





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 202 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 29 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 202 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 29 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## వైసీపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా గెలిచారన్న జగన్
- ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకంజ వేయలేదని కితాబు
- ఈ విజయాలతో పార్టీకి మరింత ఉత్తేజం వచ్చిందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో వివిధ చోట్ల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా పోరాడి గెలిచారంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా, చంద్రబాబు అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా... కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని, జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా వైసీపీ కార్యకర్తలు వెనుకంజ వేయలేదని కొనియాడారు.

వివరాలు 2లో..

## బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి...

# అంతా తీసుకుపోయారు


- యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందన్న చంద్రబాబు
- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్య
- అందరం కలిసి కృషి చేస్తే ఇండియా నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందన్న బాబు



**పెన్ పవర్ డెస్క్:**కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు. మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు.

ఐఐటీలను స్థాపించడం దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్ అభివృద్ధి బాట పట్టిందని చంద్రబాబు అన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని... ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ను మాత్రమే మనకు వదిలేసి... మన దేశం నుంచి అంతా తీసుకుపోయారని అన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండేవని... ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రైవేట్ సంస్థల ఎంట్రీ ఇవ్వడం ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలుస్తానని చెప్పినప్పుడు రాజకీయ నాయకులతో తనకు సంబంధం లేదని ఆయన చెప్పారని... ఆ తర్వాత ఆయనను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు

వివరాలు 2లో..



## త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ పై విజయ్ పార్టీ కీలక తీర్మానం

- తిరువన్నమలైయూర్ లో టీవీకే పార్టీ తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం
- సమావేశానికి హాజరైన పార్టీ అధినేత విజయ్
- మొత్తం 17 తీర్మానాలను ఆమోదించిన టీవీకే



**పెన్ పవర్ డెస్క్:** జాతీయ విద్యావిధానం లోని త్రిభాషా సూత్రాన్ని, నియోజవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)ను తమిళ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న

వివరాలు 2లో..

## వేదికపై కరాటే చేసిన మంత్రి పొన్నం, స్పీకర్ గడ్డం ప్రసాద్...

- హైదరాబాదులో కరాటే నేషనల్ టోర్నమెంట్
- గచ్చిబౌలిలో ప్రారంభోత్సవం
- ప్రారంభోత్సవానికి హాజరైన తెలంగాణ ప్రభుత్వ పెద్దలు



**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాదులోని గచ్చిబౌలిలో 4వ కియో కరాటే ఛాంపియన్ షిప్ ప్రారంభమైంది. ఈ మార్షల్ ఆర్ట్స్ ఈవెంట్ ప్రారంభో త్సవంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కరాటే డ్రెస్ లు వేసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం... వేదికగా సరదాగా స్పేరింగ్ చేశారు. అనంతరం నవ్వుతూ

వివరాలు 2లో..

## ఎమ్మెల్యే కొలికపూడిపై టీడీపీ హైకమాండ్ మరోసారి సీరియస్!



- ఆది నుంచి వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా కొలికపూడి శ్రీనివాసరావు
- నివేదిక కోరిన టీడీపీ హైకమాండ్
- ఎంపీ, జిల్లా అధ్యక్షుడు, సమన్వయకర్తలతో త్రిసభ్య కమిటీ
- 10 నెలలుగా నియోజకవర్గంలో ఏం జరుగుతోందో నివేదిక అందించాలని ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:**తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారంపై టీడీపీ హైకమాండ్ మరోసారి సీరియస్ అయింది. గత కొంతకాలంగా ఆయన వ్యవహారశైలిపై ఫిర్యాదులు వస్తున్నాయి. ఆయన పార్టీ సూచనలను బేఖాతరు చేస్తున్నారనే అసంతృప్తి పార్టీ అధిష్ఠానంలో నెలకొంది. ఈ నేపథ్యంలో, గట్టి హెచ్చరిక జారీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పార్టీ ఎంపీ, జిల్లా అధ్యక్షుడు, సమన్వయకర్తలతో

వివరాలు 2లో..

## పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వడం కుదరదు

- పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరిన టీజీ ప్రభుత్వం
- కృష్ణా నది జలాలపై ఏపీ, తెలంగాణ మధ్య వివాదం కోర్టులో ఉందన్న కేంద్రం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను వెనక్కి పంపించామన్న కేంద్ర జల్ శక్తి శాఖ



**పెన్ పవర్ డెస్క్:**పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాల ని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణా నది జలాలపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదం కోర్టులో ఉందని... ఈ నేపథ్యంలో పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వడం కుదరదని కేంద్ర జల్ శక్తి శాఖ స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

### ఇక ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్య...

## మంత్రి నారా లోకేశ్ చొరవతో 'నో బ్యాగ్ డే'

- ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వర్తింపు
- విద్యార్థులపై పాఠశాల విద్య భారం తగ్గించడమే లక్ష్యం
- నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థుల పై పాఠశాల విద్య భారాన్ని తగ్గించేందుకు, వారిలో నైపుణ్యాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త విధానాన్ని

వివరాలు 2లో..

## వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు

- విజయవాడలో సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష



**పెన్ పవర్ డెస్క్:**విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు

వివరాలు 2లో..

### వైట్ హౌస్ లో ముస్లింలకు ఇఫ్తార్ విందు...

## విందు నచ్చకపోతే ఫిర్యాదు చేయొద్దన్న ట్రంప్



- ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపిన ట్రంప్
- గతేడాది ఎన్నికల్లో ముస్లింలకు తనకు మద్దతు పలికారని వెల్లడి
- ఇఫ్తార్ విందు సందర్భంగా రంజాన్ ప్రాముఖ్యతను గుర్తుచేసిన వైనం

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్ హౌస్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గతేడాది నవంబరులో జరిగిన ఎన్నికలలో మద్దతు తెలిపిన అమెరికన్ ముస్లింలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మధ్యప్రాచ్యంలో శాంతి కోసం తన ప్రభుత్వం చేస్తున్న

వివరాలు 2లో..

## భారీ భూకంపం ధాటికి మయన్మార్ లో

# 25 మంది మృతి

- మయన్మార్, థాయిలాండ్ లో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రత నమోదు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- అంతర్జాతీయ సాయం కోరిన మయన్మార్ సైనిక ప్రభుత్వం
- థాయిలాండ్ లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన భారత ఎంబసీ

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**మయన్మార్ దేశం భారీ భూకంపం దాటికి విలవిల్లాడింది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంపం తీవ్రత గరిష్ఠంగా 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్ లో 25 మంది మృతి చెందారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద కొందరు చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. పలువురికి గాయాలయ్యాయి. అటు, మయన్మార్ రాజధాని నేపిడాలో ఎమర్జెన్సీ ప్రకటించారు.



## ఎడిటర్ వ్యూ

# కశ్మీర్ కనుమరుగేనా

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్‌గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పిపోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది.ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్పిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌లు ప్రధానంగా నేపాల్‌లో సంభవించేవి. అయితే, కేదార్‌నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్‌లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబుతున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్‌లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి.వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్‌లోని మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబట్టి, కశ్మీర్, లడఖ్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహాత్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుండా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివిటీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతాయనడంలో సందేహం లేదు.ఈ డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడంలో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ప్రభుత్వం దీని దిశగా చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణాన్ని కాపాడుకోడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన చేయాలని కూడా చెబుతున్నారు.

# ఇక ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్య... మంత్రి నారా లోకేశ్ చొరవతో 'నో బ్యాగ్ డే'

- మొదటి పేజీ తరువాయి

అమలు చేయనుంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ 'నో బ్యాగ్ డే' అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.

బడి అంటే బరువైన పుస్తకాలతో నిండిన బ్యాగులు, పరీక్షల భయం అనే ముద్రను చెరిపేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని విద్యార్థులకు చదువును మరింత ఆనందదాయకంగా మార్చేందుకు, నైపుణ్యాలను వెలికితీసేందుకు 'నో బ్యాగ్ డే' కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించనున్నారు. పుస్తకాల భారం తగ్గించి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు సాంప్రదాయ తరగతులకు బదులుగా అనేక రకాల వినోదాత్మక, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం చేస్తారు.

**నో బ్యాగ్ డే'లో విద్యార్థులకు వినోదం, విజ్ఞానం**

క్విజ్ పోటీలు: విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించేందుకు, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వృత్తి విద్యా శిక్షణ: విద్యార్థులకు వివిధ వృత్తులపై అవగాహన కల్పించి, ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇస్తారు.

సెమినార్లు, చర్చలు: సమకాలీన అంశాలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించి, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తారు.

క్రీడా పోటీలు: విద్యార్థుల్లో శారీరక ధారుడ్యాన్ని పెంపొందించేందుకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తారు.

లలిత కళలు: డ్రాయింగ్, పెయింటింగ్, సంగీతం, నృత్యం వంటి లలిత కళల్లో విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీస్తారు.

మాక్ పార్లమెంట్: విద్యార్థులకు రాజకీయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు మాక్ పార్లమెంట్ నిర్వహిస్తారు.

దీనిపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకే 'నో బ్యాగ్ డే' కార్యక్రమం. ఇది విద్యార్థులకు ఒక వినూత్న అనుభూతిని అందిస్తుంది. నైపుణ్యాధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వడమే మా లక్ష్యం. 'నో బ్యాగ్ డే' అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది విద్యావ్యవస్థలో ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరింత ఉత్సాహంగా, సంతోషంగా విద్యను అభ్యసిస్తారని ఆశిద్దాం" అని అన్నారు.

# ఎమ్మెల్యే కొలికపూడిపై టీడీపీ హైకమాండ్ మరోసారి సీరియస్!

- మొదటి పేజీ తరువాయి

కూడిన త్రిసభ్య కమిటీని వేసి, కొలికిపూడి ప్రాతినిధ్యం వహిస్తున్న తిరువూరు నియోజకవర్గంలో గత 10 నెలలుగా జరుగుతున్న పరిణామాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అందరినీ కలుపుకొని పోవాలని, పార్టీ వేదికలపైనే సమస్యలను చర్చించాలని అధిష్ఠానం పలుమార్లు సూచించినప్పటికీ కొలికపూడి తన వైఖరిని మార్చుకోలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ నేత రమేష్‌రెడ్డిపై చర్యలు తీసుకోకుంటే రెండు రోజుల్లో రాజీనామా చేస్తానని కొలికపూడి చేసిన ప్రకటన మరింత వివాదాస్పదమైంది. ఇలా బాహాటంగా వ్యాఖ్యలు చేయొద్దని చెప్పినా, కొలికపూడి వినిపించుకోకపోవడం పార్టీ అధిష్ఠానాన్ని తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. కొలికపూడి శ్రీనివాస్ ధిక్కార స్వరం విమర్శలకు తావిస్తోందని, ఇది పార్టీ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉందని టీడీపీ హైకమాండ్ భావిస్తోంది. ఆయన తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని పార్టీ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

### వైట్ హౌస్ లో ముస్లింలకు ఇఫ్తార్ విందు...

# విందు నచ్చకపోతే ఫిర్యాదు చేయొద్దన్న ట్రంప్

- మొదటి పేజీ తరువాయి

ప్రయత్నాలను వివరించారు.ఈ విందులో ట్రంప్ మాట్లాడుతూ, 2024 అధ్యక్ష ఎన్నికలలో రికార్డు స్థాయిలో మద్దతు తెలిపిన అమెరికన్ ముస్లింలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారం ప్రారంభంలో ముస్లింల మద్దతో ఓ మోస్తరుగానే ఉన్నప్పటికీ, నవంబర్‌లో ఎన్నికల నాటికి ముస్లింలు తనకు అండగా నిలిచారని వివరించారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ముస్లిం సమాజానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు తెల్లవారుజాము నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి, ప్రార్థనలపై దృష్టి పెడతారని ట్రంప్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ప్రతిరోజూ కుటుంబాలు మరియు స్నేహితులతో కలిసి అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇఫ్తార్ విందుతో ఉపవాసం విరమిస్తారని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి కోసం తామంతా ఎదురు చూస్తున్నామని స్పష్టం చేశారు. ఇక, తాను ఇచ్చి ఈ ఇఫ్తార్ ఈ విందు మీకు నచ్చుతుందని ఆశిస్తున్నానని, నచ్చకపోతే ఫిర్యాదు చేయవద్దని సరదాగా అన్నారు.

2023 అక్టోబర్ నుంచి ఇజ్రాయెల్, హమాస్ మధ్య కొనసాగుతున్న

సంఘర్షణ నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో శాంతిని నెలకొల్పడానికి తన ప్రభుత్వం చేస్తున్న దౌత్యపరమైన ప్రయత్నాలను ట్రంప్ ప్రస్తావించారు. అమెరికా, ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తిత్వంతో జనవరిలో జరిగిన కాల్పుల విరమణ మార్చి 18న ముగిసిన తర్వాత పోరాటం మళ్లీ ప్రారంభమైంది. ప్రతి ఒక్కరికీ ఆశాజనకమైన భవిష్యత్తును సృష్టించడానికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "మిమ్మల్ని ప్రేమించే వ్యక్తి వైట్ హౌస్‌లో ఉన్నాడు" అని ట్రంప్ ఉద్ఘాటించారు.

### భారీ భూకంపం ధాటికి మయన్మార్ లో

# 25 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

భూ ప్రకంకపనల ప్రభావంతో మాండలే నగరంలో ఐకానిక్ వంతెన కూడా కూలిపోయింది. దేశంలో పలు చోట్ల ఎత్తయిన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో, మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందించాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేసింది.

**బ్యాంకాక్ లో ముగ్గురి మృతి**

థాయిలాండ్ లోనూ ఇవాళ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. రాజధాని బ్యాంకాక్ లో ఓ భారీ భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు మరణించారు. ఈ భవనం శిథిలాల్లో 80 మంది చిక్కుకున్నట్టు థాయిలాండ్ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటివరకు ఏడుగురిని కాపాడారు.

**ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన భారత్**

థాయిలాండ్ లో భారతీయుల సహాయార్థం ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు.

భూకంపం ప్రభావానికి గురైన భారతీయులు ఈ హెల్ప్ లైన్ సేవలు వినియోగించుకోవాలని థాయిలాండ్ లోని భారత ఎంబసీ పేర్కొంది. థాయిలాండ్ లోని భారత ఎంబసీ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్: 066 618819218

# వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు

- మొదటి పేజీ తరువాయి

మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు.గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు.

విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

### ~~బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి...~~

# ~~అంతా తీసుకుపోయారు~~

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడానని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ పెట్టాలని కోరానని చెప్పారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ కు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారని కొనియాడారు.

మన దేశానికి ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని... మన దేశానికి మరో 40 ఏళ్ల వరకు ఆ సమస్య లేదని అన్నారు. అందరం కలిసి కృషి చేస్తే త్వరలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చెప్పారు.

# పాలమూరుకు జాతీయ హెూదా ఇవ్వడం కుదరదు

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపించినట్టు లోక్ సభకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు జల్ శక్తి శాఖ లిఖిత పూర్వకంగా ఈ మేరకు సమాధానం ఇచ్చింది.

# వైసీపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్

- మొదటి పేజీ తరువాయి

ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైసీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారని ప్రశంసించారు. "విలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైసీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. కష్టసమయంలో వీళ్లు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయపరుస్తూ విజయానికి బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను. వైసీపీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నెముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్" అంటూ జగన్ పేర్కొన్నారు.

# త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ పై విజయ్ పార్టీ కీలక తీర్మానం

- మొదటి పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వంపై ద్రవిడ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా త్రిభాషా సూత్రాన్ని, డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ సినీ హీరో విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) తీర్మానాలు చేసింది.

తమిళనాడులోని తిరువన్మయూర్ లో ఈరోజు టీవీకే తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పార్టీ అధినేత విజయ్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 17 తీర్మానాలను పార్టీ ఆమోదించింది. జాతీయ విద్యావిధానంలోని మూడు భాషల విధానం ఫెడరలిజానికి విరుద్ధమని పార్టీ అభిప్రాయపడింది. త్రిభాషా సూత్రాన్ని తాము అంగీకరించేది లేదని తెలిపింది. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని చెప్పింది. డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తామని చెప్పింది.ఇదే సమయంలో డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఉద్యోగుల పాత పెన్షన్ పథకంపై ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేసిందని విమర్శించింది. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, దీన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమయిందని దుయ్యబట్టింది. శ్రీలంక అరెస్ట్ చేసిన భారతీయ మత్స్యకారుల అంశంపై స్పందిస్తూ... మత్స్యకారులకు టీవీకే అండగా ఉంటుందని తెలిపింది.

# వేదికపై కరాటే చేసిన మంత్రి పొన్నం, స్పీకర్ గడ్డం ప్రసాద్...

- మొదటి పేజీ తరువాయి

ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారిద్దరికీ టోర్నీ ఆర్గనైజర్స్ గౌరవ బ్లాక్ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. కాగా, కియో కరాటే పోటీలు మూడు రోజుల పాటు సాగనున్నాయి. ఇవాళ్టి ప్రారంభోత్సవంలో భారత స్టార్ బాక్సర్, తెలంగాణ ఆణిముత్యం నిఖత్ జరీన్ కూడా పాల్గొని, స్ఫూర్తిదాయకంగా ప్రసంగించింది.

## రాష్ట్ర విద్యా, ఐటి మంత్రి లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన విరేష్ దేవ్...

**కురుపాం , పెన్ పవర్,మార్చి -28,**రాష్ట్ర విద్యా, ఐటీ మరియు మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ ని ఉండవల్లి గల తన నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్ర దేవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం నియోజవర్గంలో ఉన్నటువంటి దీర్ఘకాలిక సమస్యలు మరియు గిరిజన గ్రామాల విద్య, వైద్యం, రహదారి, సౌకర్యాలు కల్పించి పాఠశాలలు అభివృద్ధికి సహకరించాలని కోరటం జరిగిందని దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.




# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా


# ఈవీఎం గోదాముల వద్ద పటిష్ట భద్రత ఉండాలి






**త్రైమాసిక తనిఖీలో ఆదేశించిన జిల్లా కలెక్టర్..**

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 28** : ఈవీఎం గోదాముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద గల ఈవిఎం గోదామును వివిధ శాఖల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, ఈవీఎంలు, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు మాసాలకు (త్రైమాసిక)ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గోదామును పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈవీఎం గోడౌన్ వద్ద లాగ్ బుక్ లను పరిశీలించి, లాగ్ బుక్ లో అందరికీ అర్థమయ్యేలా వివరాలు నమోదు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను, భద్రతా సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత,కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కె.జయ, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి వివరాలు పక్కాగా ఉండాలి




**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 28 :** విద్యా సంస్థలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి సంబంధించిన వివరాలు పక్కాగా లభ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. విద్యా శాఖపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షించారు. బడి ఈడు పిల్లలు విధిగా పాఠశాలల్లో ఉండాలన్నారు. పిల్లలు బడి బయట ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వారి కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య పరిస్థితులు తదితర అంశాలపై వివరాలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల విద్యార్థుల్లో మృతులు ఉంటే వాటి వివరాలు, విశ్లేషణతో సహా ఉండాలని ఆయన చెప్పారు. పాఠశాలలలో లభ్యంగా ఉన్న మౌలిక వసతులు వివరాల నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఉపాధ్యాయ - తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆయన స్పష్టం చేశారు. పిఎం శ్రీ పాఠశాలల పనితీరు నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. సి ఆర్ పిల పనితీరు మెరుగుపడాలని ఆయన ఆదేశించారు. పనితీరు బాగులేని వారిని తొలగించుటకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

**వచ్చే విద్యా సంవత్సరంలో స్పష్టమైన ప్రమాణాలు ఉండాలి**

ప్రతీ విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు విధిగా ఉండాలని, అందుకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుండే పటిష్టమైన వ్యవస్థ పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతీ విద్యార్థి భాషా నైపుణ్యాలు, గణితంలో నాలుగు అంశాలలో స్పష్టమైన పరిజ్ఞానం కలిగి ఉండాలని అందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. చదవడం, రాయడంలో విద్యార్థి అందెవేసిన చేయి కావాలని ఆయన ఆదేశించారు. పాఠశాలల్లో వివిధ క్లబ్ లు ఏర్పాటు చేసి తద్వారా వివిధ నైతిక విలువలు, విద్యా ప్రమాణాలు, తదితర అంశాలను గూర్చి వివరించాలని ఆయన పేర్కొన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదుటకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత పటిష్టంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ప్రతీ విద్యార్థికి భవిత కార్డు జారీ చేయాలని, పౌష్టిక ఆహారాన్ని అందించుటకు మన బడి మన తోట పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా. ఎన్ టి నాయుడు, సహాయ సంచాలకులు ఎం రమా జ్యోతి, పరీక్షల సహాయ కమిషనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ తేదీనే పింఛన్లు....

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 28 :** జిల్లా కలెక్టర్ ఏ .శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పింఛన్లు, ఉపాధి హామీ తదితర అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు.

జిల్లాలో "పేదల సేవలో" భాగంగా 1,39,752 మందికి రూ.59.72 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఒకటవ తేదీ ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. మొదటి రోజునే శత శాతం పింఛన్లు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

**మండలాల వారీగా వివరాలు**

కురుపాం 6,750 పింఛన్లకు రూ.28.44 లక్షలు, పాలకొండ 7204 (రూ.29.89 లక్షలు), మక్కువ 8,270 (రూ.36.45 లక్షలు), సీతానగరం 11,100 (రూ.47.28 లక్షలు), పార్వతీపురం (అర్బన్) 5,400 (రూ.23.79 లక్షలు),
పార్వతీపురం 10,675 (రూ.46.13 లక్షలు), సీతంపేట 7,884 (రూ.32.97 లక్షలు), భామిని 6,846 (రూ.29.30 లక్షలు), జియ్యమ్మవలస 8,759 (రూ.37.52 లక్షలు), గుమ్మలక్ష్మీపురం 6,495 (రూ.26.95 లక్షలు), సాలూరు 8,217 (రూ.35.10 లక్షలు), బలిజిపేట 10,615 (రూ.45.93 లక్షలు),
గరుగుబిల్లి 8,022 (రూ.33.76 లక్షలు),
పాలకొండ (అర్బన్) 3,349 (రూ.14.37 లక్షలు), పాచిపెంట 6,663 (రూ.28.22 లక్షలు), వీరఘట్టం 9,613 (రూ.41.23 లక్షలు), సాలూరు (అర్బన్) 5,632 (రూ.24.38 లక్షలు), కొమరాడ 8,258 (రూ.35.52 లక్షలు).

**జిల్లాలో పశు తాగునీటి తొట్టెలు**

ఉపాధి హామీ పథకం కింద 117 సాగునీటి పారుదల నీటి వనతులలో పూడికలు తీసే అవకాశం ఉందని వివరించారు. 331 ప్రహరీ గోడలను మంజూరు చేయగా 317 పనులు ప్రారంభం అయ్యాయని మిగిలిన పనులు వెంటనే చేపట్టాలని ఆయన ఆదేశించారు. వంద ఎకరాలకు మించి ఆయకట్టు ఉన్న చెరువులలో చేపల పెంపకానికి పనులు చేపట్టాలని ఆయన సూచించారు. పంట గుంతలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో బ్లాక్ ప్లాంటేషన్ చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత అంశాలు దృష్టిలో పెట్టుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో సాగు నీటి సౌకర్యం పెంచుటకు గల పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఒక గ్రామం, దాని చుట్టు పక్కల భూగర్భ జలాలు పెంచుటకు పనులు ఉపయోగ పడాలని ఆయన చెప్పారు. గ్రామాలు పచ్చదనంతో నిండాలని ఆయన అన్నారు. వేసవి దృష్ట్యా పశు వులకు తాగు నీటి సౌకర్యం కల్పించుటకు తొట్టెలు నిర్మించడం జరుగుతుందని వాటిని అత్యంత ఉపయోగం ఉండే స్థలాల్లో నిర్మించాలని అన్నారు. ఉపాధి హామీ పనుల వలన వలసలు నివారించవచ్చని ఆయన చెప్పారు.

**ఒక కుటుంబం ఒక ఔత్సాహిక వేత్త**

ప్రతి కుటుంబంలో ఒక ఔత్సాహిక వేత్త ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతీ కుటుంబం ఒక ఆదాయ వనరుకు అవకాశం ఉన్న రంగాన్ని చేపట్టాలని ఆయన అన్నారు. రాగి పిండి తయారీ, పసుపు, చింత పంటల ప్రాసెసింగ్,
చేపల పెంపకం, ఉద్యాన పంటలు పండించడం, నేపియర్ గ్రాస్ (పశు గ్రాసం) పెంచడం, చెత్త నుండి సంపద తయారు చేయడం వంటి కార్యక్రమాలు చేయవచ్చని సూచించారు. ప్రతి జిల్లాలో కనీసం 10 వేల ఎకరాలలో పశు గ్రాసం పెంచాలని ముఖ్య మంత్రి ఆదేశించారని ఆయన చెప్పారు. 10 వేల కుటుంబాలకు సూర్య ఘర్ క్రింద విద్యుత్ అందించుటకు చర్యలు చేపట్టాలని ముఖ్య మంత్రి సూచించారని అన్నారు. మండల జిడిపి పెరగాలని అందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం మరింత పకడ్బందీగా పని చేయాలని ఆయన పేర్కొన్నారు.




పబ్లిక్ పర్సెప్షన్ లో జిల్లా 4వ స్థానంలో ఉండటం పట్ల ముఖ్య మంత్రి ప్రశంసించారని ఇందుకు కృషి చేసిన అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ ఎం సుధారాణి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీరింగ్ అధికారి ఓ ప్రభాకర రావు, జిల్లా ప్రణాళిక అధికారి పి వీర రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను అగ్రస్థానంలో నిలపాలి






- **ప్రజలకు సంతృప్తికర రీతిలో సేవలందిస్తూ**
- **సమష్టి కృషి చేయాలి ప్రాధాన్యత ఇస్తూ,సమ్మి ళిత ఆర్థిక విధానాలకు పెద్దపీట**
- **మూడో విడత కలెక్టర్ సదస్సులో ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశాల వివరణ**
- **వాట్సాప్ గవర్నెన్స్ కు ప్రాధాన్యత ఇచ్చి సేవల ను మరింత విస్తరించాలని సూచన**
- **అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి 28 :** స్వర్ణాంధ్ర సాకారంలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యం కావాలని, అధికారులు సమష్టి కృషి చేసి విశాఖపట్టణం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నిర్దేశిం చారు. ప్రజలకు సంతృప్తికర రీతిలో సేవలంది స్తూ, అభివృద్ధి - సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, సమ్మిళిత ఆర్థిక విధానాలకు పెద్దపీట వేస్తూ ప్రతి ఒక్కరూ వారి కర్తవ్యాలను నిర్వర్తించాలని సూచించారు. మార్చి 25, 26వ తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మూడో విడత కలెక్టర్ల సదస్సు అంశా లను శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో జిల్లా అధికారులకు వివరించిన ఆయన పలు అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. అన్ని రంగాల్లో విశాఖ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపటమే లక్ష్యంగా బాధ్యతగా పని చేయాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్, విశాఖపట్టణం 2025-29 ప్లాన్ ప్రాతిపదికగా ముందుకు సాగాలని అధికారులను పేర్కొన్నారు. విశాఖపట్టం రూపురేఖలు మార్చేలా ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, అంకిత భావం ప్రదర్శించాలని సూచించారు. మహానగ రాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేపట్టాలని, ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేలా కృషి చేయాలన్నా రు. రంగాలవారీగా వివిధ అంశాలపై పీపీటీ ఇచ్చారు.15 శాతం వృద్ధి లక్ష్యాలను చేరుకోవా లి.పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కలమైన అ వకాశాలు ఉన్నాయని, ఆ దిశగా కొత్త ప్రాజెక్టు లు చేపట్టాలని, కొత్త హోటళ్లు, రిసార్టులు ఏ ర్పాటు చేసేందుకు సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రుషి కొండ, గంభీరంలో అడ్వెంచర్ స్పోర్ట్స్ కాంప్లె క్సులు నిర్మించాలని సూచించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ పరిధిలో చేపట్టే ప్రాజెక్టులను వేగవం తం చేయాలని, అనుమతుల జారీ విషయంలో పారదర్శకత పాటించాలని, వేగం పెంచాలని సూచించారు. 15 శాతం వృద్ధి లక్ష్యాలను చేరు కునేందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, తలసరి ఆదాయం పెంచేలా చర్య లు తీసుకోవాలని నిర్దేశించారు. ప్రతి నెలా ఒక టో తారీఖున ఠంచనుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఫింఛన్లు అందజేయాలన్నారు. రేషన్ సరకులను కూడా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఇవ్వాలన్నారు. ఉచిత ఇసుక విధానం పారద ర్శకంగా అమలు కావాలని, మద్యం పాలసీకి అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపట్టాలని, అవకవతకలు జరగకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. విద్యా, వైద్య రంగంలో ప్రమాణాలు మరింత మెరుగపడాలని, ప్రయివేటుకు ధీటుగా సేవలను విస్తృతం చేయాలని సూచించారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అధి క శాతం పట్టణీకరణ కలిగిన జిల్లా అయిన్పటికీ ఉన్న గ్రామీణ మండలాల్లో వ్యవసాయంపై ప్రధా న దృష్టి సారించాలని అధికారులకు సూచించా రు. ఉద్యాన, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లాలో గుంతలు లేకుండా రోడ్ల కు మరమ్మతులు చేపట్టాలని, పరిశుద్ధమైన తాగునీటిని సరఫర చేయాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉండాలని పేర్కొన్నారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. వ్యవసాయ రంగంలో నూతన విధా నాలను అవలంభిస్తూ ప్రజలకు చేదోడుగా నిలవాలన్నారు. వచ్చే ఏడాదికి 200 హెక్టార్ల బీడు భూములను సాగులోకి తీసుకురావాలని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుం డా పటిష్ట చర్యలు చేపట్టాలని, నగరంలో ప్రశాం త వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్లో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా అన్ని విభా గాల అధికారులు బాధ్యతగా పని చేయాలని, ఉత్తమ ఫలితాలను రాబట్టాలన్నారు. వివిధ వేదికల ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలు, ఏపీఐఐసీ ఆధ్వ ర్యంలో ప్రతి నెలా 100 పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పేందుకు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచిం చారు.ఆరు నెలల్లో మెట్రో భూసేకరణకు చర్యలు.విశాఖలో చేపట్టనున్న మెట్రో రైలు ప్రాజెక్టు అవసరాల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు ఆరు నెలల్లో మొదటి దశ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించి కార్యాచరణ మొదలు పెట్టాలని, అంతర్గత రోడ్ల విషయంలో వేగం పెంచాలని సూచించారు. మెట్రో ప్రాజెక్టు, మాస్టర్ ప్లాన్ రోడ్డు వేసే మార్గంలో కొత్తగా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని, కొత్త భవనాలు, లేఅవుట్లు వేసేందుకు ప్రణాళికలు తయారు చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ నుంచి బస్ స్టేషన్ నుంచి అనుసంధానమయ్యే రోడ్ల అభివృద్ధికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులు కర్మయోగి సర్టిఫికేట్ కోర్సులు చేయాలని, పీ-4 సర్వేకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వాట్సాప్ గవర్నెన్స్ కు ప్రాధాన్యత ఇస్తూ సేవలను మరింత విస్తృతం చేయాలని, సంబంధిత నంబర్ ను పబ్లిక్ ప్రాంతాల్లో ప్రదర్శించాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూ ర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వ నాథన్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికా రు లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అగ్రహారం గ్రామాన్ని సందర్శించిన ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 28**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే విధి పంచాయతీ ఎంపీటీసీ పసుపులేటి నాగమణి పెద్ద అగ్రహారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో కాకరి కొండబాబు మరణించటంతో ఆయన అంత్యక్రియలలో పాల్గొని ఆయన కుటుంబ సభ్యులకు ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతిచెందిన కొండబాబు కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి తెలిపారని ఎంపీటీసీ నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట బుజ్జీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి త్రాగునీరు. పథకాన్ని ప్రారంభించిన ఎంపీపీ. కూడా రాజు బాబు.





**హుకుంపేట పెన్ పవర్ మార్చి28.** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ . అమిత్ బర్దర్.మరియు పాడేరు సబ్ డివిజన్ డిఎస్పి సహబాజ అహ్మద్. ఉత్తర్వుల మేరకు. కాంగండవ గ్రామం, సోభకోట పంచాయతీ నందు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్. మరియు. హుకుంపేట పోలీస్. సి ఐ , ఎస్. సన్యాసినాయుడు. సమక్షంలో ఎస్సై.ఎల్.సురేష్ గ్రామంలో 'ఇంటింటికి త్రాగునీటి సరఫరా కార్యక్రమం' సిఐ.ఎస్. సన్యాసి నాయుడు. మరియు.ఎంపీపీ కూడా రాజబాబు. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ. పోలీసింగ్ లో భాగంగా సిఐ మరియు ఎస్ఐ స్థానికంగా ఉన్న మహిళలందరికీ హెల్త్ క్యాంప్, హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేయించి, స్థానిక ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలు తెలుసుకొని, చికిత్స అందించారు. మరియు మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో ఉన్న యువకులను క్రీడలను ప్రోత్సహించాలనే. ఉద్దేశంతో వాలీబాల్ కిట్లను అందించారు, గంజాయి రవాణా. మరియు.నివారణ కు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తున్నదని, ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలపట్ల అవగాహన కలిగి ఉండి రోడ్డు ప్రమాదాలను నివారించడంలో బాధ్యత వహిస్తారని తప్పనిసరిగా ద్విచక్ర వాహనాలు. నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించి వాహన చోదకులు కచ్చితంగా హెల్మెట్. పెట్టుకొని వాహనాలు నడపాలని తెలియజేశారు.

# ఎంపీపీ నిధులతో సిసి రోడ్ నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్ పూర్ణిమ...



**హుకుంపేట పెన్ పవర్ మార్చ్28.** హుకుంపేట. మండల కేంద్రంలో స్థానిక బిఎస్ఎన్ఎల్ టవర్. నుంచి కాలేజీకి. వెళ్లే దారిలో. మండల ప్రజా పరిషత్.15వ ఆర్థిక నిధుల సంఘం నుండి. నిధులతో సుమారు 5 లక్షల వ్యయంతో. సిసి రోడ్ నిర్మాణానికి. కొబ్బరికాయ. కొట్టి పనులు ప్రారంభించారు. సర్పంచ్ సమ్మెడ వెంకట పూర్ణిమ. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గోవింద్. ఎంపీటీసీ రమా. వార్డు సభ్యులు. వెంకట్. లక్ష్మణ్. పీసా ఉపాధ్యక్షులు. మజ్జి నాగమణి. వైసిపి మండల అధ్యక్షులు అనిల్. వైసిపి సీనియర్ నాయకులు. రాజారావు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు లు ఆహ్వానం...

**కురుపాం , పెన్ పవర్,మార్చి -28,**కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల ఎన్. కొత్తగూడ కి అంగన్వాడి కార్యకర్త ఎస్టి అభ్యర్థి పెదమేరంగి కి రెండు హెల్పర్లు పోస్టులకు ఓసి అభ్యర్థులను ,జోగిరాజుపేట హెల్పర్ పోస్ట్ కు ఎస్సీ అభ్యర్థిని గానలి కి మినీ అంగన్వాడి కార్యకర్త పోస్టుకు ఎస్టీ అభ్యర్థి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఐసిడిఎస్ పి ఓ కె. విజయ గౌరీ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి 21 సంవత్సరాలనుండి 35 సంవత్సరాల లోపు గల అభ్యర్థుల మార్చి 28 నుండి ఏప్రిల్ 4 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పోస్ట్ ద్వారా గాని నేరుగా గాని ఐసిడిఎస్ కార్యాలయానికి అందజేయాలని అన్నారు.

# వ్యాధులు ప్రభల కుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి...



**కురుపాం / కొమరాడ,పెన్ పవర్ మార్చి28:** కాలానుగుణ వ్యాదులు ప్రబలకుండా క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఈ మేరకు కుమ్మరిగుంట పంచాయతీ పరిధిలో ఉన్న కందివలస గ్రామంలో వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరంలో చేపట్టిన వైద్య పరీక్షలు,ఆరోగ్య తనిఖీలు,అందజేసిన చికిత్సా వివరాలు పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత పరిశీలించారు.అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.డీహైడ్రేషన్, త్రాగునీరు విషయమై జాగ్రత్తలు సూచించారు. వేసవి రీత్యా ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని,చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే విరేచనాలు,వాంతులు మొదలగు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచించారు. క్షేత్ర స్థాయిలో అనారోగ్య లక్షణాలను సకాలంలో గుర్తించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు త్రాగునీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ తీరు పరిశీలించారు. దోమలు,లార్వా సమస్యాత్మక ప్రదేశాల వివరాలు విసిహెచ్ యాప్ లో నమోదు చేయాలన్నారు.వేసవి లో ప్రబలే అనారోగ్య సమస్యలు,తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. అరుణ్ కుమార్,ఏఎంఓ సూర్యనారాయణ, పిహెచ్ఎన్ విజయకుమారి,వైద్య సిబ్బంది వాణి,శారద,రమేష్ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి







- ఎస్సీ ఎస్టీలకు 200 ఉచిత యూనిట్లు అమలు చేయాలి
- ప్రజలపై విద్యుత్ బా రద్దు చేయాలి:సిపిఎం డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 28:**విద్యుత్ సర్దుబాటు చార్జీలు, సర్ చా, ట్రూ అప్ చార్జీలు పేరుతో ప్రజలపై వేస్తున్న భారాలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు విమ్స్ హాస్పటల్ ప్రాంగణంలో ఉన్న విశాలాక్షి నగర్ ఏఈ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో విద్యుత్ చార్జీల రద్దు చేయాలని, ట్రుఅప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయొద్దని, స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఉచితంగా అందించాలని,మురికివాడలలో నివసిస్తున్న ప్రజలందరికీ ఆధార్ కార్డు తో విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, లోడ్ చార్జీల పేరుతో అదనపు బారాలు వేయొద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపనని ఎన్నికలలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ నేడు ట్రూ అఫ్ చార్జీలు, సర్చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో అదనపు భారాలను మోపుతుందన్నారు. విద్యుత్ వాడకం కంటే ఈ చార్జీలు మోత అధికంగా ఉందన్నారు. తక్షణమే ఈ భారాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తును ప్రైవేట్ పరం చేసే చర్యలు ఆపాలన్నారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లను అదానీ కంపెనీ కు అప్పజెప్పిందన్నారు. స్మార్ట్ మీటర్లు వినియోగంలోకి వస్తే విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరుగుతాయని ముందుగా రీఛార్జి చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇది వినియోగదారులకు తీవ్రమైన నష్టమని తెలిపారు. విద్యుత్తు ప్రైవేటీకరణ జరిగినట్టయితే క్రాస్ సబ్సిడీ ఉండదని ఒక యూనిట్ తయారీకి ఎంతైతే ఖర్చవుతుందో ఆ భారాన్ని మొత్తం వినియోగదారులే భరించాలని దీనివలన రైతులు, చేతి వృత్తిదారులు, గృహ వినియోగదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ను పునఃపరిశీలన చేయాలన్నారు. మురికివాడలోను, ప్రభుత్వ స్థలాలలో నివసిస్తున్న వారికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు మీద గతంలో లాగా కరెంటు మీటర్ ఇవ్వాలని కోరారు. విద్యుత్ బారాలు రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రజా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. అనంతరం ఏఈ శ్వేత కు వినత పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి.మణి, పి శంకర్రావు, డి నాగరాజు, వి.కాంతం, ఎస్. గౌరీ, జి. నాగరాజు లతోపాటు చంద్రమౌళి,సాయి,రాజేష్ నారాయణమూర్తి,శాంతి, దేవుడమ్మ,ముత్యాలమ్మ,సతీష్,భూలోకరావు,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కాపులను ఓ.బీ.సీ లుగా గుర్తించండి.





**టెక్కలి, పెన్ పవర్, మార్చి 28**

మాతోపాటు ఆ నలుగురిని ఓబీసీ జాబితాలో చేర్చండి

రాష్ట్రంలో ఉత్తరాంధ్రా మినహా మిగిలిన 20 జిల్లాల్లో నివశిస్తున్న తూర్పుకాపు కులానికి ఓ. బి. సి. జాబితాలో చేర్చాలనే డిమాండ్ పై ,గురువారం న్యూఢిల్లీ పార్లమెంట్ భవన్లో కేంద్ర మంత్రి వర్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్, జాతీయ ఎన్సీబీసీ, ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం, బిజెపి జాతీయ ఓ బి సి చైర్మన్ లక్ష్మణ్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహరావులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు కులాలకు ఓ బి సి రిజర్వేషన్ కల్పించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. తూర్పుకాపు, కళింగ కోమటి, ఆరవల, శిష్టకరణ, సొండి సామాజిక వర్గాలను ఓ బి సి, జాబితాలో చేర్చాలనే అంశాన్ని పార్లమెంట్ ఆమోదం తెలపాలని కోరినట్లు జాతీయ ఎన్సీబీసీ కమిషన్ చైర్మన్ తెలిపారు. అనంతరం తూర్పుకాపు సామాజిక వర్గానికి ఓ బి సి రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, అలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, రాష్ట్ర తూర్పుకాపు సంఘం ఓ బి సి చైర్మన్ సరిపిడకల రామారావు, తూర్పుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర నేత, టిడిపి, శ్రీకాకుళం జిల్లా ప్రధానకార్యదర్శి పిరుకట్ల విఠల్, ఏ పి టి కే ఎస్ ఎస్, ఓ బి సి,సాధన కమిటీ చైర్మన్ పల్లా వెంకటరావు, తూర్పుకాపు నాయకుడు, టిడిపి యువజన జిల్లా ప్రాధనకార్యదర్శి బలగ శంకర్ భాస్కర్, ఐదు సామాజిక వర్గాల సంఘ ప్రతినిదులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 28.**పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని మండల ఇమ్మానుయేల్ పాస్టర్స్ ఫెలోషిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హెూలీ మైదానంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కొవ్వొత్తులు ర్యాలీలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ.. ప్రవీణ్ పగడాలకు జరిగిన ఘటన హత్యయా! లేక రోడ్డు ప్రమాదంలో మరణించారా! అనేదాని పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేసి పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి, క్రైస్తవులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో క్రైస్తవుల పట్ల క్రైస్తవ సంఘాల పట్ల దాడులు జరగకుండా ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలు ఏర్పాటు చేసి క్రైస్తవుల్ని కాపాడాలని వారు కోరారు. ప్రవీణ్ పగడాల కుటుంబాన్ని ప్రభుత్వం న్యాయం చేకూర్చాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి అల్లూరి సీతారామరాజు జిల్లా మారుమూల ముంచంగిపుట్టు మండల క్రైస్తవులు సానుభూతి తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నమన్నారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో మండల పాస్టర్లు కే మోహన్, ఏం సురేష్, వై బర్నబాస్, కే అర్జున్, జి రత్నమని, జి సుభాష్, కే మహేంద్ర తో పాటు క్రైస్తవ సోదరి సోదరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై. ప్రభుత్వం. విచారణ వేగవంతం చేయాలి.

- అరకు నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ యూనియన్.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 28.** సెయింట్ థామస్ చర్చి ఆవరణంలో పాస్టర్ జేమ్స్ ఆధ్వర్యంలో.పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానం మృతిపై ప్రభుత్వం విచారణ వేగం చేయాలని అరకు నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్. పాస్టర్లు అన్నారు. ఇలాంటివి. మళ్లీ పునరావత్వం కాకుండా. ప్రభుత్వం. తక్షణ చర్యలు తీసుకోవాలని. వారన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల. మృతి పై విచారణ చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు అన్నారు..ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేడాబార్కి. సురేష్ మరియు. అరకు నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు. మోషే. సెక్రెటరీ జేమ్స్. మరియు హుకుంపేట మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కే. ప్రేమ్. సెక్రెటరీ కె.వి. సుధాకర్. పాస్టర్ విలియమ్స్. పాస్టర్ ప్రసాద్. పాస్టర్ సాల్మన్. తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.....

- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ..



**నాతవరం, పెన్ పవర్ (మార్చి 28):** టిడిపి 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రమైన నాతవరం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నందిపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండా ఎగరవేయాలని అన్నారు. కుటుంబ సాధికార సారధులు నియామకం గురించి ప్రతి 60 ఓట్లకు ఒక జత ఒక కుటుంబ సాధికార సారధులు ఒక పురుషుడు ఒక మహిళ ఇద్దరినీ నియమించుకోవాలని, మహిళలకు అవకాశం ఇవ్వాలని,పార్టీకి పనిచేసే వారిని వెతికి వారికి అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు,నేతల విజయకుమార్,సింగపల్లి సన్యాసి దేవుడు, రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య,మండల మహిళా అధ్యక్షురాలు ఇనపసప్పల సత్యవతి,మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం,మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, మండల ఐటీడీపీ ఇంచార్జ్ శెట్టి గోపి,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ, తాండవ డీసీ నెంబరు 2 పారుపల్లి దాసు,మాజీ డిసిసిబి డైరెక్టర్ కూంద్రపు అప్పలనాయుడు,మండల తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ జీవిరెడ్డి రాజుబాబు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీస్ గ్రీవెన్స్ నిర్వహణ





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 28 :** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీస్ గ్రీవెన్స్ నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న వివిధ స్థాయిల సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను స్వయంగా పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు హోంగార్డులు హాజరై ఆరోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు. వీటి పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించి, ఆయా విజ్ఞప్తులను పరిశీలించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పోలీసు సిబ్బంది సంక్షేమం తమ ప్రథమ లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. ఉద్యోగాల్లో కలిగే ఒత్తిడిని తగ్గించేందుకు, వారి సంక్షేమాన్ని పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## జన సైనికులు,వీర మహిళలు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

- అమెరికా డెలవేర్ రాష్ట్రం లో జరిగిన సమావే శంలో పాల్గొన్న
- జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 28 :**అమెరికా మాజీ ప్రధాని జో బైడన్ సొంత రా ష్ట్రం డెలవేర్ లో జరిగిన స్థానిక జనసేన పార్టీ జన సైనికులు ,వీర మహిళలు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నేతల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ జనసేన పార్టీ దేశంలో అత్యంత ప్రజాదరణ కలి గిన పార్టీగా 100% స్ట్రైక్ రేట్ తో ఘన విజ యం సాధించామని అన్నారు. వివిధ రంగాల్లో వున్న మేధావులు, ప్రముఖులు, ఎన్నారై లు పార్టీ కోసం ఆది నుంచి కృషి చేస్తున్న ప్రతి ఒక్క రికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు కూ డా ఎన్డీఏ కూటమి మరింత బలోపేతానికి స హకారం అందించాలని ఈ సందర్భంగా కోరా రు .మెగా కుటుంబం పై వున్న అభిమానం తో రాజకీయాలలో వచ్చానని, డిప్యూటీ సి.ఎం. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే గా అవకాశం కల్పిం చారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వంశీ ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్, విష్ణు వర్ధన్, జన సైనికులు వీర మహిళలు తో పాటు జనసేన నాయకులు బొకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి మండల నూతనఅధ్యక్షుడు - పాంగి గణబాబు



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 28:-**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చింతపల్లి నూతన మండల అధ్యక్షుడిగా పాంగి గణబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన గణబాబు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, అలాగే ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు పోరాటం చేస్తానని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన వంచనను ఎండగడుతూ, వారి వైఫల్యాలను నిష్పక్షపాతంగా బయటపెడతానని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేయడాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, వారిని చైతన్యవంతులను చేస్తానని తెలిపారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు, కూటమి ప్రభుత్వ తీరును బహిర్గతం చేసి, వైకాపాను బలపరిచేందుకు నా శక్తిమేర కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గణబాబుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖ నాయకులు పాల్గొని, ఆయనకు తమ మద్దతును ప్రకటించారు.

## దమ్ము శ్రీనివాసరావుకి ఉగాది పురస్కారం



**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 29 :** జీవీఎంసీ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు అందజేసింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ఏటా నిర్వహించే ఉగాది సంబరాలలో భాగంగా ప్రజలకు సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, వాహనదారులకు హెల్మెట్ దారణపై విశేషంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్య పరిచిన జీవీఎంసీ పారిశుధ్య కార్మికుడు దమ్ము శ్రీనివాసరావుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్



జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఆంజనేయులు, గంట్ల శ్రీనుబాబు, నారాయణ రవికుమార్ మరియు రాష్ట్ర నగర పాత్రికేయులు సమక్షంలో ఘనంగా సత్కరించారు.

# చేతిపంపు బోర్లు ఏర్పాటు

**ఇంపాక్ట్ ఇనిషియేటివ్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 28:** చింతపల్లి సాయి నగర్ చెందిన యువజీవన సేవ సంఘం ఆధ్వర్యంలో

ఇంపాక్ట్ ఇనిషియేటివ్స్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహాయంతో చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని మల్లవరం, పెదబరడ పంచాయతీ చినబరడ గ్రామాలలో చేతిపంపు బోర్లను ఏర్పాటు చేయడం జరిగిందని యువ జీవన సేవా సంఘం అధ్యక్షుడు కదుల్ల మధుసూదనరావు అన్నారు. శుక్రవారం ఆయా గ్రామాలలో స్థానిక గ్రామస్తులతో కలిసి తాగునీటి చేతిపంపు బోర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువజీవన సేవా సంఘం అధ్యక్షుడు మధుసూదనరావు మాట్లాడుతూ, గ్రామ ప్రజల దైనందిన అవసరాల కోసం నీటి వనరులను అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా తాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాలలో తమ వంతుగా ఇంపాక్ట్ ఇనిషియేటివ్స్ ఆర్గనైజేషన్ బృందం యొక్క ఆర్థిక సహాయంతో తాగునీటి చేతిపంపు బోర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవిలో త్రాగునీటికి అనేక గ్రామాలు ఇబ్బందులు పడుతున్నాయని ఇది గమనించిన తమ సేవా సంఘం, ఇంపాక్ట్ ఇనిషియేటివ్స్ ఆర్గనైజేషన్ సహాయంతో అవసరమైన గ్రామాలకు తాగునీటి బోర్లను నిర్మించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రజలు ఈ చేతిపంపు బోర్లను సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. తాగునీరు సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామాల ప్రజలు తమను సంప్రదించినట్లయితే ఆ గ్రామాలకు చేతిపంపు బోర్ల నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గ్రామాలలో చేతి పంపు బోర్లు నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఇంపాక్ట్ ఇనిషియేటివ్స్ ఆర్గనైజేషన్ బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కొత్త బోర్ల ఏర్పాటు వల్ల తమ గ్రామాలకు తాగునీటి సమస్య కొంతమేర తీరిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ, యువజీవన సేవా సంఘం, ఇంపాక్ట్ ఇనిషియేటివ్స్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్ 66 మందికి కారుణ్య నియామక ఉత్త ర్వులు





**విధులను క్రమ శిక్షణ తో నిర్వహించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**

**క్రమ శిక్షణతో అధికారులు అప్పజెప్పిన విధు లను నిర్వర్తించాలి**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 28.** : అధికారులు కేటాయించిన విధులను క్రమ శిక్షణతో నిర్వహించి ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసా ద్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ 66 మందికి కారుణ్య నియామక ఉత్త ర్వులను జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసిహాల్ లో అందజేశారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిశ్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రభుత్వ ఉద్యోగిగా అవకాశం పొందిన మీ అందరూ భాద్యతతో మెలగాలని సూచిం చారు,ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలి

- వక్ఫ్ఆస్తులవిషయంలోకేంద్రము ఉపసంహరించుకోవాలి.
- చింతపల్లి మజీద్ ఏ క్యూబా లో నిరసన తెలుపుతున్న ముస్లింలు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 28:-** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్నివక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లింలకు వ్యతిరేకంగా నిరసిస్తూ చింతపల్లిలో మజీద్ ఏ క్యూబా లో శుక్రవారం ముస్లింలు నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మజీద్ అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు 2024 ను నిరసిస్తూ ఆలిండియా పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు స్థానిక ముస్లింలు శుక్రవారం నిరసన గళం వినిపించారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి వక్ఫ్ బోర్డు పేరిట ఉన్న ఆస్తులను కేంద్ర ప్రభుత్వం సవరించే దిశగా ఆలోచన చేయడం, దానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలిపేందుకు ప్రయత్నిస్తుండడాన్ని ముస్లింలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గురువారం ముస్లింలకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును బహిష్కరించిన విషయం తెలిసిందే. అదే క్రమంలో శుక్రవారం ప్రతి ముస్లిం నల్ల బ్యాడ్జీలు ధరించి జుమ్మా నమాజుకు హాజరుకావాలని మత పెద్దలు పిలుపునిచ్చిన నేపథ్యంలో చింతపల్లి లోను ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక మజీద్ లో జుమ్మా నమాజ్ ఆచరించారు. ఈ సమస్యపై నేడు (29న) విజయవాడలో ముస్లిం లంతా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నో ఏళ్లుగా వక్ఫ్ బోర్డు పేరిట ఉన్న ఆస్తులను సవరించి తమకు అన్యాయం చేయడాన్ని ముస్లింలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.

## ముస్లిం సోదరులతో ప్రత్యేక పార్ధనలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 28 :** పవిత్ర రంజాన్ మాసంలో సందర్భంగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు పాల్గొన్నారు. గోపాలపట్నం మెయిన్ రోడ్, మరియు 89 వ వార్డు కొత్తపాలెంలో మసీదు నందు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక పార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 89వ వార్డ్, టీడీపీ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ మరియు టీడీపీ నాయకులు అయితంశెట్టి కోటేశ్వరరావు, నారిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్ కుమార్, అయితంశెట్టి గోపీ, దాడి సురేష్, జీలని, బత్తుల శ్రీను, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన అనకాపల్లి నూకాంబిక దేవస్థానం ఈవో



**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 28 :** శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంపలి రాంబాబు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్ర పండుగగా ప్రకటించబడిన అమ్మవారి కొత్త అమావాస్య జాతర ఈ రోజు నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా, ఆలయానికి ఆహ్వానిస్తూ ఎస్పీకి ఆలయ పరిపాలన, భక్తుల ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలపై వివరణ ఇచ్చారు. అలాగే జాతర సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం తీసుకుంటున్న ప్రత్యేక ఏర్పాట్లు, దేవస్థానం నిర్వహిస్తున్న విశేష కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరిచే సూచనలు పైన సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా పోలీసులు, భక్తుల రద్దీకి అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతారని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు.

# అమ్మ నీ లక్ష్యం నెరవేరాలి

- అమ్మ నీ విజయం మాకు గర్వకారణం
- తల్లి కలను నెరవేర్చేందుకు కూతుళ్ల అండ



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 28:**
చింతపల్లి కేంద్రీయ ఆశ్రమోన్నత పాఠశాలలో ఓపెన్ పదవ తరగతి సార్వత్రిక పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో ఓ తల్లి తన చివరి సోషల్ ఎగ్జామ్ రాస్తుండగా, ఆమె కూతుళ్లు ప్రత్యేకంగా పరీక్షా కేంద్రానికి వచ్చి తమ మాతృదేవికి శుభాకాంక్షలు తెలిపారు.
కుటుంబ బాధ్యతల నడుమ చదువును ఆపేసిన ఓ తల్లి%ౌ% ఏళ్ల తర్వాత తన లక్ష్యాన్ని చేరుకునేందుకు మళ్లీ పుస్తకాలను చేతబట్టింది. ఇప్పుడు ఆమె పదవ తరగతి చివరి పరీక్ష రాస్తోంది. ఈ ప్రత్యేక ఘట్టంలో, ఆమె కూతుళ్లు పరీక్షా కేంద్రానికి వచ్చి తల్లికి శుభాకాంక్షలు తెలుపుతూ మద్దతుగా నిలిచారు. తల్లి తన కలను నెరవేర్చేందుకు వేసిన ప్రతి అడుగుకూ, కూతుళ్లు అండగా నిలుస్తున్న ఈ దృశ్యం అందరి హృదయాన్ని హత్తుకునేలా ఉంది. పరీక్షా హాల్ వరకు తల్లిని తీసుకొచ్చి, ఆత్మవిశ్వాసం నింపి, చిన్నగా కానుకలు అందజేస్తూ "అమ్మా, నీ విజయం మా గర్వకారణం" అంటూ వారు పలికిన మాటలు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని ఉప్పొంగేలా చేశాయి. విద్యకు వయస్సు అడ్డంకి కాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమేనని ఈ తల్లి మరోసారి నిరూపించింది. కూతుళ్లు తల్లి కలను గౌరవించి, ఆమె లక్ష్య సాధనకు మద్దతుగా నిలిచిన తీరు, ప్రతి తల్లికీ, ప్రతి పిల్లకూ స్ఫూర్తినిచ్చేలా ఉంది. ఈ తల్లి విజయాన్ని అందరూ ఆకాంక్షిస్తూ, "మీ లక్ష్యం నెరవేరాలి... మీ తపన ఫలించాలి!" అని ఆశీస్సులు అందిస్తున్నారు. ఈ సంఘటన కుటుంబ మద్దతు ఉంటే ఏదైనా సాధ్యమే అనే గొప్ప సందేశాన్ని అందిస్తుంది అనడంలో సందేహం లేదు.

# శక్తి యాప్ తో మహిళలకు రక్షణ

- చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు
- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి






**చింతపల్లి పెన్ పవర్ మార్చి 28:**-చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు కళాశాల ఆవరణలో దిశ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రతి మహిళ మొబైల్ ఫోన్ లో శక్తి యాప్ ఉండాలని విద్యార్థులతో మొబైల్ లో శక్తి యాప్ ఇన్ స్టాల్ చేయించారు
కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఈ యాప్ అందుబాటులో తీసుకొచ్చిందని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటే పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని అన్నారు మహిళలకు ఆపద సమయంలో సమాచారం పోలీసులకు శక్తి బంధాలు అప్రమతమై సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని సహచరులు అందిస్తున్నారు. శక్తియాప్ కలిగిన మహిళలు ఆపద సమయంలో సింగిల్ టచ్ ద్వారా శక్తి బృందానికి సమాచారం పంపవచ్చును అన్నారు మహిళా ఒక్క ప్రాంతంలో నుంచి మరో ప్రాంతానికి ప్రయాణం ఎప్పుడు ఆమె గమ్యస్థానం చేరుకునే వరకు లైవ్ ట్రాక్ ఉంటుందన్నారు ఆపద సంభవిస్తే ఆడియో వీడియో కంట్రోల్ రూమ్ కి చేరుతుందని వెంటనే శక్తి బృందం స్పందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ వెంకటేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఎం నాయకులు







- జెడ్పీ అతిథి గృహం నుండి నాలుగు రోడ్ల మీదుగా మండల తహసిల్దార్ కార్యాలయం భారీ ర్యాలీ.
- పీఎం జన్మన్ 2.0 గృహాలకు 10 లక్షల రూపాయలు తక్షణమే పెంచాలి.
- లంచాలు వసూలు చేస్తున్న హౌసింగ్ సిబ్బందిపై తక్షణమే చర్యలు చేపట్టాలి.
- కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చెయ్యాలి.
- సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్. సిపిఎం నాయకులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 28.** రాష్ట్ర సిపిఎం పార్టీ కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా మండలంలోని 13 పంచాయతీల 106 గ్రామాలలో పార్టీ మండల కమిటీ సభ్యులతో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను వెలికి తీశామని సిపిఎం మండల కార్యదర్శి కర్ర త్రినాథ్ తెలిపారు. ఆయా గ్రామలకు మౌలిక సదుపాయాలు పరిష్కార చర్యల్లో భాగంగా శుక్రవారం పలు గ్రామాల నుండి కదలి వచ్చిన జన ప్రభంజనంతో జిల్లా పరిషత్ అతిథి గృహం నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం వద్ద పీఎం జన్మన్ గృహాలకు 10 లక్షలు మంజూరు చేయాలని, పి ఎం ఏ వై 2.0 పథకంలో అర్హులైన లబ్ధిదారులందరినీ 10 లక్షలు రూ కేటాయించి గృహాలు మంజూరు చేయాలని నినాదాలు చేశారు. మండల తహసీల్దార్ నర్సమ్మ, ఇన్చార్జి ఎంపీడీవో సూర్యనారాయణ, హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. పీఎం జన్మన్ గృహాల బిల్లులు మంజూరుకు హౌసింగ్ శాఖ, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు డబ్బులు వసూలు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లంచాలకు పాల్పడిన వారిని శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ప్రతి లబ్ధిదారుడు బిల్లు మంజూరుకు 5 నుండి 10వేల రూ.. వసూలు చేస్తున్నారన్నారు. గృహాల సర్వే వేగవంతం చేసి నూతన గృహాలకు బిల్లులు మంజూరు చేసి ఆదివాసి గిరిజనులందరికి న్యాయం చేయాలన్నారు. జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కిలో 200 చొప్పున జిసిసి కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. ఎండాకాలంలో జీడి తోటల దగ్ధమైన రైతులకు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కొండపోడు పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. పసుపు పంటకు కిలోకు 300 కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం ప్రకటించాలని, జిసిసి ద్వారా కొనుగోలు చేసి పసుపు రైతులకు న్యాయం చేయాలని, దళారుల చేతుల్లో ఆదివాసులు మోసపోతున్నారని అన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో ఏట 200 పని దినాలు కల్పించి, రోజువారి వేతనం 600 ప్రకటించాలన్నారు. మార్మూల గిరిజన ప్రాంతాల్లో రహదారులు, బీటి రోడ్లు, బ్రిడ్జిలు, వంతెనలు, పాఠశాల భవనాలు, అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణాలు చేపట్టి గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని కోరారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్డులో ఏడింగ్, డివైడింగ్ చేసి నూతన కార్డులు పంపిణీ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు పది నెలలు పూర్తయినప్పటికీ కనీసం వృద్ధాప్య, వితంతు, వికలాంగు పింఛన్ల మంజూరు చేయలేదన్నారు. తక్షణమే పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపీఎం మండల కమిటీ సభ్యులు ఎం ఎం శ్రీను, నర్సింగ్ పడాల్, శంకర్రావు, నరసయ్య, నారాయణ, జీనబంధు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు వారి సంప్రదాయం ఉట్టిపడేలా



- మామిడాకుల తోరణాలు,అరటి చెట్లతో అలం కరణలు
- ఉగాది వేడుకల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా
- విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు
- జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్.

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 28. :** శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలను సంప్రదా యబద్ధంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పా ట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉగాది వేడుకల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావే శాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, మార్చి 30 వ తేదీన ఉగాది వేడుకలను ఉడా చిల్డ్రన్ ఎరీనా ఆడిటోరియంలో నిర్వహించను న్నట్లు తెలిపారు. తెలుగు వారి సంప్రదాయం ఉట్టిపడే విధంగా మామిడాకుల తోరణాలు, అరటి చెట్లతో అలంకరణలు చేయాలని సూచిం చారు. కవి సమ్మేళనం, జ్యోతి ప్రజ్వలన తదితర ఏర్పాట్లలను పర్యాటక శాఖ నిర్వహిం చాలని ఆదేశించారు. పార్కింగ్ ఏర్పాట్లు మరి యు బందోబస్తు ఏర్పాట్లు పోలిసు శాఖ చూడా లని కోరారు. త్రాగు నీరు, శానిటేషన్ పనులను జి.వి.యం.సి అధికారులు చూడాలని అన్నారు. దేవాదాయ శాఖ మరియు సింహాచలం దేవశాస్థ నం అధికారులు పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆడిటోరియంలో కార్యాక్రమాలను విక్షించేందుకు వీలుగా ఎల్.ఇ. డి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. ఉగాది సంబ రాలు జరిగే ప్రాంగణమంతా పూలతో అలంకరిం చాలని హార్టికల్చర్ శాఖాధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ క్యాంపు ఏర్పా ట్లు, ఫైర్ ఫైటింగ్ ఎక్విం‌ప్మెంట్ ఏర్పాటు చేయాల ని సంబంధింత అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని వి ద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు
ఈ సమావేశంలో డి.ఆర్.ఒ భవానీ శంకర్, విశా ఖపట్నం,బీమిలి ఆర్.డి.ఒ.లు శ్రీ లేఖ,సంగీత్ మహాదూర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గోన్నారు



## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చిన మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి



**కురుపాం ,పెన్ పవర్, మార్చి -28,** కురుపాం మండల కేంద్రంలో గల శివన్నపేట జామా మసీదులో ముస్లిం సోదరులకు మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి, మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత రాజ్ శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఇచ్చి 55 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పిటిసి జి. సుజాత, వై. సి.పి రాష్ట్ర మైనార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ నూరెళ్ళ, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, మండల కోప్షన్ సభ్యులు షేక్ జిలానీ, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, మండలంలో గల వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలు

- నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో
- పరిశ్రమలు నెలకొల్పేందుకు పక్కా ప్రణాళికలతో రండి
- రూ.23,870 కోట్లతో నాబార్డు "పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 విడుదల
- డీఐఈపీసీ సమావేశంలో ఔత్సాహికులకు
- కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 28 :** చిన్నచిన్న యూనిట్ల రూపంలో పరిశ్రమలు నెల కొల్పేందుకు పారిశ్రామిక ఔత్సాహికులు పక్కా ప్రణాళికలతో రావాలని, వారికి అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటి కే పరిశ్రమలు నిర్వహిస్తున్న వారు సాంకేతిక సహాయం, నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరకు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలించి తగిన చర్య లు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పేం దుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సంద ర్భంగా సూచించారు. 2025-26 వార్షిక ప్రణాళి కను దృష్టిలో పెట్టుకొని ఔత్సాహికులు, అధికా రులు సమన్వయంతో వ్యవహరించాలని, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పాలని పేర్కొన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాప నకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కర ణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. వన రులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామి కంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో. బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి న ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంసీ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరిం చాలన్నారు. కోర్టు కేసులు, విజిలెన్స్ కేసుల విషయంలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటోనగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదు పాయాలపై, అన్ని రకాల సమావేశాలకు, సభల కు ఉపయోగపడే విధంగా పెద్ద హాలు నిర్మాణం పై కలెక్టరుకు నివేదించారు. రూ.23,8 70 కోట్ల తో "పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్" విడుదల విశాఖపట్నం జిల్లా అవసరాలను దృ ష్టిలో ఉంచుకొని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ 2025-26 సంవత్స రానికి సంబంధించి రూపొందించిన "పోటెన్షియ ల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్"ను కలెక్టర్, ఇతర అధికా రుల చేతుల మీదుగా డీఐపీఈసీ సమావేశం అనంతరం విడుదల చేశారు. రూ.23,870.62 కోట్లతో క్రెడిట్ ప్లాన్ రూపొందించినట్లు నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రణాళిక ముఖ్యంగా ఎం.ఎస్.ఎం.ఈ.లు, పునరుత్పాదక ఇంధనం, ఎగుమతి క్రెడిట్, సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ రంగా నికి రూ.16,207.50 కోట్లు, ఎగుమతి ఆధారిత వ్యాపారాల కోసం రూ.612 కోట్లు, పునరుత్పా దక ఇంధన రంగానికి రూ.300.74 కోట్లు, వ్యవ సాయ రంగానికి రూ.3,368.99 కోట్లు, ఇతర విభిన్న అవసరాల కోసం రూ.3,384.38 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ ప్రణాళిక అన్ని రంగాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడంలో దోహదపడుతుందని బసంత్ కుమార్ పేర్కొన్నా రు.
ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వి. ఆదిశేషు, నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, పలు పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్ లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు.


- ముఖ్య అతిథిలుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



**గాజువాక:పెన్ పవర్, మార్చి 28:**గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఎర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిలు ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మతపెద్ద ఆధ్వర్యంలో మసీద్ లో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది అని, ముస్లిం సోదరులు అందరూ ఆ అల్లా దయవల్ల సుఖ సంతోషాలతో ఉండాలని,ఇంత మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యం చేసిన కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు పావడ రమణమూర్తి, డివి సూరిబాబు,జీవి రమణ, కడుపుట్ల శ్రీను, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులు ఈకేవైసీ గడువు పెంచాలి.

- సుమారు మూడు నెలలు గడువు పొడిగించాలి?.జిల్లా కలెక్టర్ స్పందించాలి!
- పాచి పెంట చిన్నస్వామి
- ఏపీ కాంగ్రెస్ పార్టీ డిమాండ్.



**అరకులోయ పెన్ పవర్ 28:**అరకులోయ నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రులకు ఒక ప్రకటన విడుదల చేసిన ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి! మాట్లాడుతు ఈకేవైసీ రేషన్ కార్డుదారులకు ఈనెల 31వ తేదీ చివరి గడువు అని రాష్ట్ర కూటమి ప్రభుత్వము సంబంధిత అధికారులు ప్రకటించడం వలన గిరిజనులు ఈకే వైసి చేసుకోవడానికి మారుమూల ప్రాంతాల నుండి మండల కేంద్రానికి చేరుకొని ఈ కేవైసీ చేసుకోవడం చాలా కష్టతరం అవుతుంది కొందరికి ఆధార్ కార్డు సరిగా అప్డేట్ లేదు ఆధార్ కార్డు అప్డేట్ లేకపోతే రేషన్ కార్డు ఈ కేవైసీ అవటం లేదు ఏప్రిల్ నెల రేషన్ బియ్యం ఈ కేవైసీ ఉంటేనే ఇస్తామని నిబంధన ప్రభుత్వం ప్రకటించింది దీనిని కాంగ్రెస్ పార్టీ నుండి ఖండిస్తున్నాము సరైన సమయము ఇవ్వకుండా ప్రజలకు భయాందోళన గురి చేయడము ఇది సరైన పద్ధతి కాదు అదేవిధంగా ఇతర జిల్లాలలో ఇతర ఇతర మండలాలలో విద్యా సంవత్సరం విద్యార్థులు పాఠశాలలో కళాశాలలో చదువుకుంటున్నారు అందరికీ వివిధ పబ్లిక్ పరీక్షలు జరుగుతుంది పాఠశాల నుండి విద్యార్థులు ఈ కేవైసీ కోసం రావడానికి ఇబ్బందికరంగా ఉంటుంది సరిగా సాంకేతిక సమస్యలు ఉండటం వలన ఈ కేవైసీ చేసుకోవడానికి ఇబ్బంది కరంగా ఉంటుంది దీనినీ పరిగణలకు తీసుకుని సుమారు మూడు నెలల గడువు ఈ కేవైసీ కి పెంచాలని ఈ కేవైసీ చేసుకోపోయినా ఏప్రిల్ నెల రేషన్ బియ్యము అందరికీ పంపిణీ చేయాలని కూటమి రాష్ట్ర ప్రభుత్వానికి అల్లూరి జిల్లా కలెక్టర్ కి గిరిజనుల తరఫున
కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రామ్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నేత కే పవన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోర్ర గోవింద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాకవరం షాపులో అక్రమ మద్యం పట్టివేత.

- పోలీసులు పట్టుకున్న అక్రమ మద్యం విలువ లక్ష 42,470 రూపాయలు.
- నిందితుడిని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 28.**ఒక లక్ష 42 వేల 470 రూపాయల విలువచేసే అక్రమంగా నిల్వచేసి అమ్ముతున్న మద్యమును పట్టుకొని సీజ్ చేసి నిందితుడిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై జే రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన అందించిన వివరాల ప్రకారం.. ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయతీ కేంద్ర గ్రామానికి చెందిన పాంగి మహేష్ కిరాణా షాపులో అక్రమంగా మద్యమముతున్నట్లు సమాచారం అందిందని దీంతో తన సిబ్బందితో మాకవరం చేరుకొని కిరాణా షాపులు తనిఖీలు నిర్వహించగా అక్రమ మద్యం గుట్టురట్టు అయిందని అన్నారు. అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని స్వాధీనపరచుకొని ముంచంగి పుట్టు పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి పరిశీలించగా కింగ్ ఫిషర్ 20 బాక్సులు, ఒక్కొక్క బాక్సులో 12 చొప్పున240 బాటిల్లు. షార్ట్ విస్కీ 5బాక్సులు,( ఒక్కొక్క బాక్స్ కి 48 చొప్పున 240 బాటిళ్లు). సిల్వర్ ట్రిక్స్ ఒక బాక్సు (48 బాటిళ్లు). ఇంపీరియల్ బ్లూ 1 బాక్స్ (48 బాటిళ్లు). మెక్టోల్ ఒక బాక్స్ ,(48 బాటిళ్ళు). రాయల్ స్టాగ్ ఒక బాక్స్ (48 బాటిళ్లు). ఏసీ బ్లాక్ (ఒక బాక్స్ 48 బాటిళు ్లు) పైన తెలిపిన మందు బాటిళ్లు 108 ఎంఎల్ మందు కలిగి ఉన్నదని ఆయన అన్నారు. పట్టుబడ్డ అక్రమ మద్యం ఎటువంటి బిల్స్ లేనందున ఆంధ్ర మద్యామ లేక ఒడిస్సా మద్యామ గుర్తించడం కష్టంగా ఉందని ఆయన అన్నారు. మండలంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేస్తుంటే కఠిన చర్యలతో పాటు కేసు నమోదు చేస్తామన్నారు. నిందితుడుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఆయన పేర్కొన్నారు. అక్రమ మద్యం కేసులో నిందితుడుని విడిచిపెట్టి మరొకరిని కేసు నమోదు చేశారని అపోహాలు ప్రచారం జరుగుతుందని అందులో ఎలాంటి నిజం లేదని ఎస్ఐ అన్నారు. కిరాణా షాపుల్లో అక్రమ మద్యం స్వాధీన పరుచుకున్న సమయంలో మహేష్ బాబు అక్రమ మద్యం నిందితుడుగా అంగీకరించాడని దీంతోనే పూర్తిగా విచారణ చేసి కేసు నమోదు చేశామని ఆయన అన్నారు. ఈ అక్రమ మద్యం పై పూర్తిస్థాయిగా విచారణ చేపడుతున్నామని, మా విచారణలో ఎవరైనా దొరికితే అటువంటి వారిపై కూడా చర్యలు చేపడతామని ఎస్సై రామకృష్ణ విలేకరులతో అన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అండగా నిలవాలి







- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథ కాలను చేరువ చేయాలి
- జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 28** : ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వారికి అన్ని రకాల అవకాశాలను కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను చేరువ చేయాలని సూచించారు. శుక్రవారం సా యంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా విజిలెన్స్ %d% మానటరింగ్ కమిటీ సమావే శం జరిగింది. ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్.భవాని శంకర్, విశాఖపట్నం, బీమిలి ఆర్.డి.ఒ లు శ్రీ లేఖ, సంగీత్ మహా దూర్, డీసీపీలు, ఏసీపీలు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, విజిలెన్స్ కమిటీ సభ్యు లు భాగస్వామ్యమయ్యారు.సమావేశంలో భాగంగా ఇప్పటి వరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను సాంఘిక సంక్షేమ శాఖ డీడీ వివరించారు. ఇన్వెస్టిగేషన్, విచారణ దశలో ఉన్న కేసుల గురించి తెలిపారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. బాధితులకు నిర్ణీత కాలంలో నష్టపరిహారం చెల్లించాలని చెప్పారు. డివిజన్, మండల స్థాయిల్లో సివిల్ రైట్స్ డేలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ, దర్యాప్తు విషయంలో జాగ్రత్త వహిం చాలని, బాధితులకు అండగా నిలవాలని అధి కారులకు సూచించారు.
ఈ క్రమంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చిం చారు. ఇటీవల ఆక్సీజన్ టవర్స్ లో జరిగిన ఘటన గురించి ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రస్తావించి పోలిసు పని తీరు ను ప్రశం శించారు

# వై.సి.పి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు బలైన అనస్థీషియా డాక్టర్ సుధాకర్





**కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**న్యాయమే గెలుస్తుంది: హోంమంత్రి అనిత**

**అనిస్థిషియా డాక్టర్ సుధాకర్ ఇంటికెళ్లి కుటుం బాన్ని ఓదార్చిన హోంమంత్రి**

**కొడుకును కోల్పోవడం, సీబీఐ దర్యాప్తు ఆల స్యంపై భావోద్వేగానికి లోనైన తల్లి కావేరిబాయి**

**కలవాలంటూ ఫోన్ చేయడంతో తనే స్వయంగా వెళ్లి పరామర్శించిన హోంమంత్రి**

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసు కుంటామని భరోసా**

**వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు డాక్టర్ సుధాకర్ బలయ్యారన్న హోంమంత్రి**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి, 28** :వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు బలైన అనస్థీషియా డాక్టర్ సుధాకర్ ఇంటికి హోంమంత్రి అనిత స్వయంగా వెళ్లారు. తనను కలవాలనుకుంటున్నట్లు డాక్టర్ సుధాకర్ తల్లి కావేరిబాయి ఫోన్ చేసి హోంమంత్రిని సమయం కోరారు. "నన్ను కలవడానికి మీరెందుకమ్మా నేనే వస్తా"నని చెప్పి హోంమంత్రి అనిత శు క్రవారం స్వయంగా వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించా రు. తన బిడ్డను కోల్పోయిన నాటి పరిస్థితుల ను, నేటికీ సీబీఐ దర్యాప్తు పూర్తికాకపోవడం తలచుకుని కావేరిబాయి ఈ సందర్భంగా భావో ద్వేగానికి లోనయ్యారు. ధైర్యంగా ఉండాలని ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుందని హోంమం త్రి అనిత ఆమెకు ధైర్యాన్నిచ్చారు.కూటమి ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉం టామని ఆ కుటుంబ సభ్యులని ఆమె ఓదార్చా రు. డాక్టర్ సుధాకర్ బాబు తల్లి కావేరిబాయి తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని విషయాలను ముఖ్యమంత్రిగారికి వివరించి తగు చర్యలు చేపడతామని హోంమంత్రి అనిత భరోసాని చ్చారు. కరోనా సమయంలో మాస్కుల వంటి కనీస వైద్య సౌకర్యాలు కూడా లేవని, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఎవరూ తమకు సహ కరించడం లేదని తీవ్ర విమర్శలు చేసిన నేప థ్యంలో సుధాకర్ను వైసీపీ ప్రభుత్వం విధుల నుంచి సస్పెండ్ చేసింది. దీనిపై హైకోర్టులో కేసు నడిచింది. కోర్టు కూడా సీబీఐతో విచారణ జరిపించి ఆయనకు సంబంధించిన ఫిర్యాదుల పై నివేదిక సమీకరించింది. టీడీపీ మహిళా అధ్యక్షురాలిగా అనిత రాసిన లేఖను సుమో టోగా తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి ఆ నాడు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

## పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగారం, జరిమానా

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మార్చి 28** :
విజయనగరం మహిళా పోలీసు స్టేషన్లో 2021 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు,విజయనగరం పట్టణం గోకపేటకు చెందిన కంది సన్యాసిరావు అలియాస్ సిద్ధు (19సం.లు)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20 సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10, 500/-లు జరిమానా విధిస్తూ మార్చి 28న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,మార్చి 28న తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. విజయన గరం పట్టణానికి చెందిన 16 సంవత్సరాల బాలికతో విజయన గరం పట్టణం గోకపేటకి చెందిన నిందితుడు ఫేస్బుక్ లో పరిచయం ఏర్పరుచుకొని, ఆమెను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి, తరచూ తన ఇంటికి తీసుకువెళ్ళి బాలికపై అత్యాచారంకు పాల్పడినట్లు, గర్భ వతిని చేసి, పెండ్లికి నిరాకరించి మోసం చేసిన ట్లుగా విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా,అప్పటి ఎస్ఐ బి.స్వర్ణలత పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి దిశా మహిళా పిఎస్ డిఎస్పీ టి.త్రినాధ్ దర్యాప్తు చేసి, నింది తుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.ఈ కేసులో ప్రాసిక్యూష ను పూర్తి అయ్యే విధంగా మహిళా పిఎస్ సిఐ ఇ.నర్సింహమూర్తి చర్యలు చేపట్టగా, నిందితు డు మైనరు బాలికపై అత్యా చారంకు పాల్పడి, గర్భవతిని చేసినట్లుగా నేరం రుజువు కావడం తో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె. నాగమణి నిందితుడికి 20సం.లు కఠిన కారాగారం మరియు రూ.10, 500/-ల జరిమా నా విధిస్తూ తీర్పు వెల్లడించార ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,తెలిపారు. ఈ కేసులో బాధితు రాలికి రూ.2లక్షల నష్ట పరిహా రంను మంజూరు చేయాలనిఅధికారులను ఆదేశిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసులో నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజా నారావు వాదనలు వినిపించగా,మహిళా పోలీ సు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇ.నర్సింహమూర్తి పర్య వేక్షణలో కోర్టు కానిస్టేబుల్ జి.ఎస్.నాయుడు, సి.ఎం.ఎ స్. హెడ్కానిస్టేబులు సిహెచ్.రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు.
ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా పోలీసు వారి తరుపున వాదనలు వినిపించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానారావు,ఇతర అధికారు లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అభినందించారు.





# రోడ్డు ప్రమాద బాధితులకు గాయాలు పాలైన వ్యక్తుల కు రు.3,00,000/-లు పరిహారం అందజేత.

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 28** :
రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా చనిపోయిన వ్యక్తికి 2 లక్షల రూపాయ లు మరియు ఇద్దరు గాయాలు పాలైన వ్యక్తుల కు 50 వేల రూపాయలు చొప్పున ముగ్గురు బాధితులకు రు.3,00,000/-లు పరిహారం అందజేత.విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందేవరకు కావలిసిన సహాయం అందజేయడం జరుగుతున్నది. ఈ సహాయ కేంద్రం తీసుకున్న చర్యలు ఫలితంగా ఇటీవల హిట్ %d% రన్ ప్రమాదాల్లో చనిపోయిన గొరుగంట్ల దుర్గ ప్రసాద్ రావు సన్నాఫ్ వెంకట రమణా మూర్తికి 2 లక్షల రూపాయలు మరియు తీవ్ర గాయాలు పాలైన,పత్రుని తిరుమల శ్రీనివా సా సన్నాఫ్ శ్రీరామ్ దున్న చంద్ర శేఖర్ సన్నా ఫ్ దున్న సూరయ్య అను విశాఖపట్నం వారికి ఒక్కొక్కరికి రూ.50,000/- చొప్పున వారి యొ క్క బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిం ది. ఇప్పటివరకు జి ఐ కౌన్సిల్ ద్వారా 30 మం దికి 25 లక్షల 50 వేల రూపాయలు కాంపెన్సే షన్ విశాఖపట్నం సిటీకి వారికి ఇవ్వడం జరిగి నది. మరియు హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరి కైనా సహాయం కొరకు రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని లేదా టోల్ ఫ్రీ నెం బర్

## క్యాన్సర్ వ్యక్తికి ఆదివాసి ట్రస్ట్ చేయూత

- ఆదివాసి ట్రస్ట్ చైర్మన్
- కోరాబు బాలం పడాల్



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 28:-**చింతపల్లి పంచాయితీ లో అంతర్ల గ్రామానికి చెందిన కవడం సోమలింగం ఈయన గత కొంతకాలం నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు ఉన్నారు, ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె బి పడాల్ ని కుటుంబ సభ్యులు కలవగా ఈయన పరిస్థితిని తెలుసుకున్నటువంటి ట్రస్ట్ చైర్మన్ తక్షణమే మెరుగైన వైద్యం కోసం కవడం సోమలింగం విశాఖపట్నం కార్పొరేట్ ఆసుపత్రి పంపించడం జరిగింది.

## వివాహ మహోత్సవానికి హాజరైన ప్రభుత్వ విప్ %d% కురుపాం శాసనసభ్యురాలు.



**గుమ్మలక్ష్మీపురం 28, మర్చి పెన్ పవర్:** బొద్దిడి గ్రామానికి చెందిన మండంగి శేషగిరి, కస్తూరి దంపతులు ఆహ్వానం మేరకు శుక్రవారం నాడు,వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై. చి. దిలీప్ కుమార్, చి.ల.సౌ.పార్వతి లను ఆశీర్వదించారు. ఆమె వెంట నాయకులు డొంకాడ రామకృష్ణ, రాంబాబు, పురుషోత్తం నాయుడు, కళావతి,భుజంగరావు, సింహాచలం, రామారావు,మనోహర్ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి నేతలు జామియా మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 28:** మండల టిడిపి నేతలు స్థానిక జామియా మసీద్ లో ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు.

మసీదులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయబాబు, మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, పట్టణ టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామిలు టిడిపి పార్టీ శ్రేణులతో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు టిడిపి శ్రేణులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్ధనలు,ఇఫ్తార్ విందులో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమ నిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసం ఉండి అల్లాహ్ కృపకు పాత్రులవు తారని అన్నారు. వ్యక్తిగత క్రమశిక్షణ ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువు షేక్ దిల్బర్ హుస్సేన్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు,కౌన్సిలర్లు పెంద్ర శ్రీను,కోనాల వెంకట రమణ,ఎండగుడి నాగబాబు, పలివెల శ్రీనివాస్,జిగటాపు సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,బుద్ధ ఈశ్వరరావు,ధనేకుల భద్రరావు,షేక్ ఇమ్రాన్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీవిష్ణువు ఆలయ నిర్మాణానికి కంబాల లక్ష విరాళం



**గోకవరం, పెన్ పవర్, మార్చి 28 :** కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో నిర్మిస్తున్న శ్రీమహావిష్ణువు ఆలయ నిర్మాణానికి విశ్వ హిందూ ధర్మ పరిషత్ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందించవలసినదిగా కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావును కోరగా శుక్రవారం తంటికొండ రోడ్డులోని సిఎండి కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనకోటి దొర వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు బత్తుల నానాజీ నాగ రమేష్ వీరాంజలి కందికట్ల మూర్తి అంబటి ప్రసాద్ తదితరులు ఉన్నారు

# జగ్గంపేట ఏఎంసీ చైర్మన్ గా అడపా భరత్ కుమార్



**గోకవరం, పెన్ పవర్, మార్చి 28 :** జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని కామరాజుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అడపా భరత్ కుమార్ నియమితులైనట్లు తెలుగుదేశం పార్టీ వర్గాలు వెల్లడించాయి. భరత్ కుమార్ కు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

## అదృశ్యమైన వివాహిత ఆచూకీ లభ్యం.



**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 28:** అదృశ్యమైన వివాహిత ఆచూకీ లభ్యమైనట్లు కిర్లంపూడి ఎస్సై జి సతీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన ఒక వివాహితకు ఇష్టం లేని పెళ్లి చేశారు.దీంతో ఈ నెల 21న ఆమె ఇంట్లో నుండి బయటకు వెళ్ళిపోయింది. దీంతో తల్లిదండ్రులు కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ, జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు కిర్లంపూడి మహిళా హెడ్ కానిస్టేబుల్, చక్రవేణి వివాహిత యొక్క బంధువులు ఇళ్ళకు రౌతులపూడి, ఎస్ పైడిపాల, కోటనందూరు, అన్నవరం, అచ్చంపేట, సర్పవరం, జల్దాం గ్రామంలో విచారణ నిర్వహించి ఎట్టకేలకు వివాహిత యొక్క ఆచూకీ కొనుగొని ఆమె తాలూకు బంధువులకు అప్పగించడం జరిగిందన్నారు. అదృశ్యమైన వివాహిత ఆచూకీ కనుగొన్న చక్రవేణిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించిన్నట్లు ఎస్సై, జి సతీష్ తెలిపారు.

# ఆరుగురు చిన్నారులు అదృశ్యం







**ఆలమూరు,పెన్ పవర్, మార్చి 28:**ఆరుగురు చిన్నారులు అదృష్టమైన ఘటన మండల కేంద్రమైన ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం ఆలమూరు ఖడ్రికపేటకు చెందిన కొమరిగిరి కరుణ(14), కొమరిగిరి పృథ్వి వర్మ(12), గంధం సత్యనారాయణ(13), మద్రి సంతోష్(14), కోమరిగిరి పండు(12), కోమరిగిరి మారుతి(12) అనే ఆరుగురు చిన్నారులు ఈనెల 24వ తేదీన అదృశ్యమయ్యారన్నారు. వీరందరూ పలు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. ఇటీవల పాఠశాలకు వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియపరచాలని, తగిన పారితోషం అందిస్తామన్నారు. ఎస్సై 9440904849, రూరల్ సీఐ 9440796527







## నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి క్యూ కొడుతున్న భక్తులు.





**-జాతర మహోత్సవానికి భారీ ఏర్పాట్లు.**

**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 28:** మండల కేంద్రమైన కిర్లంపూడి లో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నుండి అమ్మవారి ఆలయానికి భక్తులు క్యూ కడుతున్నారు. కొత్త అమావాస్య సందర్భంగా ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని కిర్లంపూడి నూకాలమ్మ అమ్మవారి ఆలయాన్ని ఇప్పటికే ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలాంకరణలతో ముస్తాబు చేయడమే కాకుండా, రోడ్డుకి ఇరువైపులా భారీ లైటింగ్ ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి జరిగే జాతర మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానుడంతో ఆలయం వద్ద కిర్లంపూడి ఎస్సై జి సతీష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారి ఆలయం వద్ద జరిగే ఉగాది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# తెదేపానే శ్రీనివాస్ కి ప్రాణం.. ఆయన ఇల్లే పార్టీకి ప్రచారం..!

నేడు తెదేపా ఆవిర్భావ దినోత్సవం

**పెనుమంట్ర(పోడూరు), పెన్ పవర్ మార్చి-28 :** పేద బడుగు బలహీనవర్గాల బలోపేతానికి ఆవిర్భవించింది తెలుగుదేశం పార్టీ. ప్రజాసేవ, ప్రజా సమస్యల పోరాటం, అభివృద్ధి, సంక్షేమ పాలన అందించడమే లక్ష్యంగా నాడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజల కోసం, %ఎతీఎ% ప్రజల వలన, ప్రజల చేత ప్రజాస్వామ్య పార్టీగా ఏర్పడి క్రమశిక్షణ, నిబద్ధత, కార్యచరణ సాధనే లక్ష్యంగా కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. ఆ పార్టీలో ఒక సమిదగా పశ్చిమగోదావరి జిల్లా, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని యలకల శ్రీనివాస్, సుజాత దంపతులు. వారిరువురికి తెదేపా అంటే ప్రాణం. పార్టీ ప్రయోజనాలు పొంది పార్టీలు మారే నాయకులు కార్యకర్తలకు వారు ఆదర్శం. తెదేపాయే ప్రాణంగా ఆ పార్టీ బలోపేతానికి కృషి చేసే వారికి వీరే స్ఫూర్తి. ప్రతిపక్ష పార్టీకి చెందిన వారిని వేధింపులు, దాడులు గురిచేసిన వైకాపా అధికారంలో ఉన్న 2022లో పార్టీపై ఆసక్తి కేవలం ఎన్నికల ప్రచార సమయంలో మాత్రమే మాత్రమే చూపటం కాక నేటి రాజకీయాలకు స్ఫూర్తి. ఇంటి అడ్రస్సే పార్టీ గుర్తుగా మార్చుకుని తెదేపా వీరాభిమాని శ్రీనివాస్ తనదైన ముద్ర వేసుకున్నారు. శ్రీనివాస్ ఓటు హక్కు పొందిన నాటి నుంచి తన ధ్యాస, శ్వాస తెదేపా ప్రతిష్ట, బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. 1994 నుంచి తెదేపా విజయానికి కృషి చేస్తున్నారు. పార్టీ బలపరిచిన నాయకులకు తోడ్పాటును అందిస్తున్నారు.గ్రామ ఉపసర్పంచిగా పనిచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యేగా గెలుపొంది రూ.25 లక్షల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేశారు. ఇలా మంత్రి రామానాయుడు గ్రామ తెదేపా నాయకులు పరస్పరం పార్టీ అభిమానాన్ని వ్యక్తపరుస్తూ గ్రామంలోనే కాక, మండలం, నియోజకవర్గం పార్టీ సభ్యత్వ నమోదులు రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచాయంటే మంత్రి రామానాయుడు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకుల క్రమశిక్షణ, నిబద్ధత, కార్యచరణకు నిదర్శనం.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తే అధినేత.

**మీ వల్లనే కోటి సభ్యత్వాలతో టీడీపీ రికార్డు సృష్టించింది.**

**నాయకులు చింతకాయల రాంబాబు**

**పాయకరావుపేట పెన్ పవర్ న్యూస్:**మార్చి 29 శనివారం రోజున మనం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని నాయకులు చింతకాయల రాంబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీ గ్రామ, మండల, పట్టణ పరిధిలో తెలుగుదేశం జెండాను ఎగరవేసి తమ అభిమానాన్ని తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



# క్రైస్తవ బోధకుడు హత్యపై కేసు నమోదు

చేసి నిందితులను అరెస్టు చేయాలి




**పద్మనాభం, పెన్ పవర్ మార్చి 28.** :మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయం ఎదుట పద్మనాభం పాస్టర్స్ వెల్ఫే ర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం పాస్టర్లు నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. హత్య కు గురైన రవి పగడాల క్రైస్తవ భ ఇటీవల గత నాలుగు రోజుల క్రితం రాజమండ్రిలో హత్య చేసి ఎటువంటి సాక్షలు హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కేసు పూర్వపరాలు బయటికి తెలియాలని పాస్టర్లు డిమాండ్ చేశా రు. ఈ కేసు పై ఎటువంటి పురోగతి లేని లేక పోతే ఉద్యమాలు వద్రుతం చేస్తామని. 40 మం ది పాస్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని తాసిల్దార్ కి ఆనంద్ రావుకు వినతి పత్రం అందజేశారు. జాన్ విక్టర్ డేవిడ్ పద్మ కుమార్ అబ్రహం తది తరులు పాల్గొన్నారు.

# విద్యా అభివృద్ధితోనే లక్ష్యసాధన

**కాజులూరు ,పెన్ పవర్ మార్చి 28:** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి పట్టుదలతో చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం పోయ్యేరు మండల పరిషత్ పాఠశాలలో స్థానిక దాత క్షత్రియ సభ్యులు జంపన శ్రీనివాసరాజు స్వచ్ఛంద విరాళంతో భోజనశాల, సరస్వతీ దేవి మందిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించి, విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాథమిక విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందన్నారు. స్వచ్ఛందంగా భోజనశాల, సరస్వతీదేవి విగ్రహాల ఏర్పాటుకు కృషిచేసిన శ్రీనివాసరాజు ను మంత్రి అభినందించారు.జడ్పీ పాఠశాలను అనుకొని ఉన్న చెరువుగట్టును అభివృద్ధి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, రమేష్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ డి డేవిడ్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## నామినేటెడ్ పోస్టుల్లో బీజేపీకి అవకాశం ఇవ్వండి

- మంత్రికి బిక్కిన వినతి



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 28 :** ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో బీజేపీ నేతలకు అవకాశం ఇవ్వాలని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణకు కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సూచించారు. కాకినాడ పర్యటనకు వచ్చిన మంత్రి నారాయణను బిక్కిన శుక్రవారం బస చేస్తున్న గదిలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణతో బిక్కిన కూటమి ప్రభుత్వంలో భాగంగా దేవాలయాలు, మార్కెట్ కమిటీలు, ఇతర కార్పొరేషన్ పదవుల్లో బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు చోటు కల్పించాలని కోరారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బిక్కిన తెలిపారు.

## అక్నూ కాకినాడ లో నూతన ప్రవేశాలకు ప్రచార పోస్టర్ విడుదల




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 28 :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్ క్యాంపస్, కాకినాడలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త ప్రవేశాల కోసం క్యాంపస్ విద్యార్థులచే ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు అన్ని సౌకర్యాలను కలిగివుంది అని తెలిపారు. ఎం.ఎ ఇంగ్లిష్,ఎం.ఏ పొలిటికల్ సైన్స్, ఎం.ఏపబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎం.ఏ ఎకనామిక్స్, ఎం.ఎస్సి మ్యాథమెటిక్స్, ఎం.కామ్ వంటి పీజీ కోర్సుల్లో 33 సీట్లు , ఎం.బి.ఏ,ఎం.సి.ఏ కోర్సులలో 66 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఎపి ఐ సెట్ ,ఎపి పీజీ సెట్ కోసం క్యాంపస్ కోడ్ ఏ కె ఎన్ కె అని వివరించారు. క్యాంపస్‌లో పురుషులు, మహిళల కోసం అత్యాధునిక సౌకర్యాలు కలిగిన వేర్వేరు హాస్టల్ సదుపాయాలు , ప్రభుత్వం అందించే రీఎంబర్స్మెంట్ (ఎస్సీ, ఎస్టీ ,బీసీ ఆర్థికం గా వెనకబడిన మరియు మైనారిటీ విద్యార్థులకు వర్తిస్తుంది),

గ్రంథాలయం, ఆధునిక తరగతి గదులు, స్వచ్ఛమైన తాగునీరు, ఆరోగ్యకరమైన భోజన వసతి, ప్రశాంతమైన వాతావరణం ఈ విద్యాసంస్థ ప్రత్యేకతలు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ ఎప్పుడు ముందు ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు,బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఎం.ఎస్.ఎన్ క్యాంపస్‌కు అడ్మిషన్ తీసుకోవాలనుకునే విద్యార్థులు ఈ అవకాశం ను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు అడ్మిషన్స్ సెల్ కరీం -9701827564, ప్రిన్సిపాల్ ఆఫీస్ 9121002926 , అచ్చంపేట జంక్షన్ లో గల క్యాంపస్ ను సంప్రదించవలసిందిగా సూచించారు.

## వాడపల్లి వెంకన్న అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు.





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 28:**కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన 50 రూపాయల క్యూలైన్ వారధిని అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన పేవర్ బ్లాక్ ఉచిత క్యూలైన్ ను ప్రారంభించారు.అనంతరం స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు కు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),కాయల జగన్నాథం మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టిడ్కో గృహాల లబ్ధిదారులను బ్యాంకు అధికారులు వేధింపుల ఆపాలి

- జిల్లాలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతూ ఉంటుంది
- బోడశకుర్రు పల్లిపాలెంలో స్మశాన వాటిక రహదారి ఆక్రమణపై
- అధికారులు చర్యలు తీసుకోవాలి



**అల్లవరం, పెన్ పవర్, మార్చ్ 28:**సిపిఎం పార్టీ బృందం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడశకుర్రు పల్లిపాలెంలో శుక్రవారం సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి ఏటా వరదలు సంభవించిన సమయంలో వరద నీరు గ్రామంలోకి రావడంతో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పార్టీ బృందం ముందు వాపోయారు.పల్లిపాలెంలో వంద కుటుంబాలు పైగా జీవనం సాగిస్తున్నమని వరదల సమయంలో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. వరదలు వచ్చిన సమయంలో వారం రోజులు పైగా ఇల్లు మధ్యనే నీరు నిలిచి ఉండడంతో పిల్లలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వరద నీరు తగ్గాక బురద మట్టి విష సర్పాలతో అనేక ఇబ్బంది పడుతున్నామని వివరించారు. వరద నీరు కాలనీలోకి రాకుండా ఏటిగట్టు వద్ద కాంక్రీట్ తో శాశ్వతంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయాలని తద్వారా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు సిపిఎం పార్టీ బృందానికి తెలిపారు. అలాగే పల్లిపాలెం గ్రామస్తులకు స్మశాన వాటిక రహదారి కబ్జాకు గురైందని అనేకమార్లు అధికారులకు కలెక్టర్ కార్యాలయాలకు వెంట పత్రాలు అందజేసిన సమస్య పరిష్కారం కాలేదని ప్రభుత్వం కలగజేసుకుని వస్తానానికి దారి ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఓఎన్జిసి రిలయన్స్ వంటి చమురు సంస్థల నుండి మత్స్యకారులకు అందే సహాయం వచ్చేలా చూడాలని అలాగే మత్స్యకార భరోసా వేట విరామ సమయంలో అందజేసే ఆర్థిక సహాయం కూడా వచ్చేలా చూడాలని వారిని కోరారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ బోడసకుర్రు పల్లిపాలెం గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ ఒకటో తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు హాజరుకావాలని తెలిపారు. అనంతరం అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో గృహాలకు సంబంధించి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బ్యాంకు రుణాలు రద్దు చేస్తామని అన్నారని బ్యాంకు అధికారులు బ్యాంకు వాయిదాలు చెల్లించకపోతే అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇల్లు వేలం వేస్తామని జప్తు చేస్తామని వేధింపులకు గురిచేస్తున్నారని వారు తెలిపారు.తాగునీటి ట్యాంకర్లు ద్వారా పురపాలక సంఘం వారు పంపిణీ చేయాలని ఇక్కడ సుమారు 600 మంది కుటుంబాలకు పైగా లబ్ధిదారులు నివాసం ఉంటున్నారని దీంతో బయట నుంచి మంచినీరు కొనుగోలు చేసుకోవాలసిన పరిస్థితి నెలకొందని వారు తెలిపారు..నివాసం ఉంటున్న వారు ఎవరైనా మరణిస్తే స్మశాన వాటిక లేదని అమలాపురం వెళ్ళవలసి వస్తోందని టిడ్కో గృహాలకు సంబంధించి లబ్దిదారులు మృతిచెందితే ఎక్కడ ఖననం చేయాలో తెలియక రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఇప్పటి వరకు మరణించిన వారిని బయట ప్రాంతాలకు తీసుకెళ్లి దహన సంస్కారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని దహన సంస్కారాలు కోసం కొంత భూమిని గోదావరి తీరాన ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.టిడ్కో గృహాలకు చుట్టూ ప్రహారీగోడలు లేకపోవడం వలన పశువులు, పందులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని రాత్రి వేళలో అపరిచిత వ్యక్తులు దొంగలు బెడద కూడా ఉందని వీటిపై చర్యలు తీసుకోవాల్సిందిగా టిడ్కో గృహాల లబ్ధిదారులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడ్కో గృహాలు సంబంధించి సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నాలుగు రోజులు సైకిల్ యాత్రలో గుర్తించిన సమస్యలపై సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని ప్రజలందరూ పోరాటంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టి.నాగ వరలక్ష్మి , ఎన్.బలరాం, జి.దుర్గాప్రసాద్ సిపిఎం పార్టీ నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి, కే. గోపాల్, జి. సిద్ధార్థ,ఎస్ఎఫ్ఐ నాయకులు కె. ప్రణీత్ సాయి, చైతన్య, అశోక్ ప్రజాసంఘాల నాయకులు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం - సిపిఐ





**భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలు**

**టీ నరసాపురం, పెన్ పవర్, మార్చి28:** భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలు సందర్భంగా నిర్వహించే ప్రచార జాత కార్యక్రమం శుక్రవారం టి నరసాపురం, బందంచర్ల, కేతవరం,అల్లంచర్ల రాజు పాలెం, కొత్త గూడెం గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా టి నరసాపురం అంబేద్కర్ సెంటర్ లో కృష్ణ చైతన్య ప్రచార జాత ను ఉద్దేశించి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది అన్నారు. భారత దేశంలో బ్యాంకుల జాతీయ కరణ,భూ సంస్కరణల చట్టం ద్వారా లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత సిపిఐకే దక్కుతుంది అన్నారు. యుపిఎ 1 సిపిఐ మద్దతుతో సమాచార హక్కు చట్టం, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం భారత దేశంలో స్వాతంత్ర్య ఫలాలు కొంత మంది కార్పొరేట్లకే సొంతమౌతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కోనేరు రంగారావు భూ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు పరిరక్షించాలి అన్నారు. పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని పేదల కోసం గ్రామాలలో మూడు సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు ఏలూరు జిల్లా కార్యదర్శి కుంచె వసంత రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గుర్వయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్లు బి ఎన్ సాగర్, తొర్లపాటి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, వీరంకి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న కళ్యాణ మహోత్సవ పనులను పరిశీలించిన ఆర్డీవో పి. శ్రీకర్





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 28:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంచేసియున్న కోనసీమ తిరుపతి చందన స్వరూపుడు ,ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంగా శరవేగంగా జరుగుతున్న పనులను శుక్రవారం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ పి. శ్రీకర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవాలకు విచ్చేసే స్వామివారి భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వేసవికాలం దృష్టిలో పెట్టుకుని చిన్నపిల్లలు వృద్ధులు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కళ్యాణ మహోత్సవమునకు దూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ మహోత్సవాలకు అతిముఖ్యమైన ప్రదేశం కళ్యాణ వేదికను పరిశీలించి ముఖ్య సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు ,అధికారులు ఎమ్మార్వో రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పక్కా ఇళ్ళు నిర్మించాలి...





- వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు
- బాధితులకు అండగా ఉంటాం
- బాధితులకు ఆర్థిక సాయం అందించిన ముద్రగడ

**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 28 :** మండలంలో ఓమ్మంగి గ్రామంలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మొగిలి పెద సత్తిబాబు, మొగిలి కృష్ణ కుటుంబాలను వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సత్తిబాబు, కృష్ణ కుటుంబ సభ్యులు అగ్ని ప్రమాదంలో తమ సర్వం కూలిపోయామని గిరిబాబు వద్ద వాపోయారు. గిరిబాబు జరిగిన ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే బాధిత కుటుంబాలకు పక్కా ఇళ్ళు నిర్మించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని గిరిబాబు భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం, 5000 రూపాయలను గిరిబాబు అందజేశారు. గిరిబాబు మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామిశెట్టి నాని, ఎంపీపీ గోళ్ల క్రాంతి సుధాకర్, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, బెహరా దొరబాబు, గుడాల వెంకటరత్నం , శేరు కృష్ణ అడబాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల స్వయం సమృద్ధికి కృషి

**మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొత్తపల్లి ధనలక్ష్మి వెల్లడి**

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 28:**పేద, మధ్యతరగతి, సామాన్య మహిళల జీవనోపాధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు, రాయితీలు సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి అన్నారు. ఆలమూరులోని స్త్రీశక్తి భవనంలో ఏపీఎం ఎం.ధనరాజు అధ్యక్షతన డ్వాక్రా మహిళల జీవనోపాధి%-%ప్రణాళిక తయారీ అనే అంశంపై శుక్రవారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి హాజరై వెలుగు శాఖ అధికారులతో కలిసి యానిమేటర్లు, ఎన్యుమలేటర్లకు శిక్షణను ఇచ్చారు. డ్వాక్రా మహిళలందరి జీవనోపాధి కల్పించడంతో పాటు అర్హులైన వారందరికి రాయితీలపై రుణాలను అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసి నివేదికను రూపొందించాలన్నారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డ్వాక్రా మహిళలకు మంజూరు చేయాల్సిన రుణాలు, ఏర్పాటు చేయదల్చుకున్న యూనిట్ల వివరాలను సమగ్రంగా అధ్యయనం చేయాలన్నారు. ఇటీవల కాలంలో ప్రతి డ్వాక్రా సంఘానికి మంజూరు చేస్తున్న సుమారు రూ 20 లక్షల వరకూ రుణ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రుణం తీసుకున్న మహిళలందరూ స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా యానిమేటర్లు,



ఎన్యుమలేటర్లు పనిచేయాలని ఎంఎంఏ ధనలక్ష్మి, ఏపీఎం ధనరాజు తెలిపారు.

అనంతరం గ్రామాల వారీగా డ్వాక్రా సంఘ వివరాలను, రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న డ్వాక్రా సంఘాల వివరాలను జేఏ ఎంఎన్ కుమార్ అడిగి నమోదు చేసుకున్నారు.

# ఆర్థిక జీవనోపాధి ప్రణాళికకు శిక్షణా కార్యక్రమం

**సీతానగరం, పెన్ పవర్, మార్చి28:**సీతానగరం మడలంలోని స్థానిక స్త్రీ శక్తి కార్యాలయం మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2025-2026 ఆర్థిక సం"రానికి జీవనోపాదులు బలోపేతానికి రుణాలు మంజూరు నిమిత్తం మండల సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారి ఆధ్వర్యంలో ఎపిఎమ్ జిలానీ ఆర్థిక జీవనోపాధికి వార్షిక ప్రణాళిక నిమిత్తం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.మండల స్థాయిలో 236 ఎన్యుమరెటర్లను ఎంపిక చేసి ప్రతీ ఎన్యుమరెటరుకి 5 నుండి 6 సంఘాలను ట్యాగ్ చేసి ప్రతీ సంఘం లైవ్ మీటింగ్ నిర్వహించే విధంగా సంఘం సమావేశం యొక్క స్థలం జియో ట్యాగ్ చెయ్యాలని ప్రతి సభ్యురాలు హాజరు కావాలని అందరికీ ఫొటో తీసుకుని అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా సంఘం యొక్క కుటుంబ జీవనోపాధి వివరములు ఆర్థిక సంవత్సరానికి గాను వారి యొక్క ఆదాయం మరియు కుటుంబ సభ్యుల వృత్తి , ఉద్యోగాలు నమోదు చేయాలి. అదే విధంగా సభ్యురాలుకి జీవనోపాధి నిమిత్తం భవిష్యత్తులో 2025-2026 సంవత్సరం లో సభ్యురాలుకి అవసరం అయ్యే రుణాలను సైతం ఇప్పుడే ఈ సర్వే నందు నమోదు చేసి రుణం పొందే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయు విధంగా వివో ఏ వారిని సూపర్ వైజర్ గా ఉండి




ఎన్యుమరెటర్లుచే డేటా ఎంట్రీ చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 6 రోజులు పాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి హరిబాబు, ధారా లక్ష్మీ,ఎమ్. వెంకట లక్ష్మీ, వివో ఏ లు పాల్గొన్నారు,

## సత్యదేవుని హుండీ ఆదాయం రూ.కోటి 19 లక్షలు



**అన్నవరం, పెన్ పవర్, మార్చి 28 :** అన్నవరం సత్యదేవునికి హుండీల ద్వారా రూ. కోటి 19 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కొండపైన గల స్వామివారి శాశ్వత కళ్యాణ మండపంలో దేవస్థానం చైర్మన్ రోహిత్, ఈవో సుబ్బారావు సమక్షంలో అధికారులు ఉద్యోగులు సంయుక్తంగా హుండీల ద్వారా లభించిన సొమ్మును లెక్కించారు. ఇందులో పైన పేర్కొన్న నగదు తో పాటు 26 గ్రాముల బంగారం, 512 గ్రాములు వెండి లభించాయి. అలాగే యూఎస్ఏ 46, మలేషియా 15, ఆస్ట్రేలియా 20, యూఏఈ 105, సౌదీ సెంట్రల్ బ్యాంక్ 5, యూరో 60 లభించినట్లు అకౌంట్స్ విభాగం అధికారులు వెల్లడించారు. లెక్కింపు కార్యక్రమంలో ఏఈవోలు, సూపరింటెండెంట్లు ఇతర అధికారులు, సిబ్బంది, సేవాసమితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి



**కాజులూరు,పెన్‌పవర్,మార్చి28:**మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య పకృతి వ్యవసాయం ఏపీసీఎన్ఎఫ్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాస్టర్ ట్రైనర్ ధనలక్ష్మి హాజరై ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ సహాయకులకు,డ్వాక్రా సంఘాలకు ఉమ్మడిగా శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకుని, ఆరోగ్యవంతమైన పంటలను పండించే విధంగా వ్యవసాయ సహాయకులు రైతులకు తగు సూచనలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కె.సురేష్,ఐసీఆర్‌పి సత్యవతి, వ్యవసాయ సహాయకులు,డ్వాక్రా వీవోఏలు,ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులంతా రైతు సేవా కేంద్రాల్లో తమ పొలాన్ని నమోదు చేయించుకోవాలి-ఏఓ రుచిత



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 28:**మండలంలో భూములు కలిగిన రైతులంతా తమ భూములు కలిగిన గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు తమ ఆధార్, పొలం పాస్ బుక్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబరు గల ఫోన్ తీసుకుని వెళ్ళి మార్చి 31వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవలెనని గురువారం ఒక ప్రకటనలో మండల వ్యవసాయాధికారిణి రుచిత తెలిపారు. మండలంలో మొత్తం 6163 మంది పీఎం కిసాన్ పోర్టల్ నందు ఎన్రోల్ అవ్వగా ఈ రోజు వరకూ 4625(75 శాతం) మంది ఫార్మర్ రిజిస్ట్రీ నందు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో క్యాంపు మోడ్ లో ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయటం జరుగుతోందని, కనుక ఇంకనూ రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులంతా త్వరితగతిన రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిందిగా కోరుతున్నామని తెలియజేశారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల బిషప్ జోసఫ్ ఆండ్రోస్ ఆధ్వర్యంలో సంతాప సభ .





**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 28:**ఏలేశ్వరంలో మండల యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ నాయకులు బిషప్ జోసెఫ్ ఆంధ్రూస్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి పెద్ద వీధి సిఓఎం చర్చిలో గురువారం రాత్రి సంతాప సభ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశం లో జోసెఫ్ ఆంధ్రూస్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని,ఈ మృతి పై ప్రభుత్వం నిజనిర్ధారణ కమిటీ వేసి ప్రవీణ్ పగడాల మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి అన్నారు. అంతేకాకుండా క్రైస్తవులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని ప్రభుత్వం చొరవ తీసుకొని అరికట్టే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. చిన్నప్పుడు మనం నేర్చుకున్న పాఠాలు అన్ని మతాలవారు సోదర భావంతో మెలగాలని అందరూ కలిసిమెలిసి ఉండాలని ప్రతిజ్ఞ చేసిన రోజులు మర్చిపోకూడదని ఆయన అన్నారు. ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవుల అందరి హృదయాలలో దిగ్భ్రాంతిని మిగిల్చిందనారు.ఈ సమావేశంలో స్థానిక సంఘ కాపరి సము చంద్, జిల్లా నాయకులు ఇమ్మానియేల్ రాజ్, మండల ప్రెసిడెంట్ ఎం సత్యానందం, కమిటీ సభ్యులు ఆమోస్, సువర్ణమ్మ,జై రాజు,ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికాస ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

ప్లకార్డు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 28 :**వికాస ఆధ్వర్యంలో ఈనెల 29 శనివారం తుని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు వికాస పీడీ కె. లచ్చారావు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను తెలుపు ప్లకార్డును శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 33 ప్రముఖ కంపెనీలలో 1235 ఉద్యోగాలకు 29 వ తేదీ శనివారం తునిలో జరుగుతున్న జాబ్ మేళా లో జిల్లాలోని అర్హులైన అభ్యర్థులందరూ పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాసా పిడి కె.లచ్చారావు వికాస సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీని చేసిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 28:**మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన రూ.2,52,666 విలువ గల చెక్కులను అందజేసిన కొవ్వూరు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. ప్రక్కిలంక, వేగేశ్వరపురం, బల్లిపాడు, పెద్దేవం, తిరుగుడుమెట్ట గ్రామాల్లోని లబ్ధిదారులకు వారి గృహాల్లో అందజేసినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. అదేవిధంగా కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కూటమి ప్రభుత్వం నిర్విరామ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ, టీడీపీ నాయకులు కొప్పాక కోట్నీస్, నాయుడు హనుమంతరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి నారాయణ





ఘన స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 28 :**జిల్లా ఇంచార్జ్ మంత్రి, మునిసిపల్,పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కాకినాడ జిల్లా పర్యటన లో భాగంగా శుక్రవారం కాకినాడ రూరల్ శాసన సభ్యులు
వారి ఆహ్వానం మేరకు వలసపాకల గంగరాజు నగర్ లో గల కాకినాడ రూరల్ జనసేన పార్టీ కార్యాలయమునకు విచ్చేసారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే ఆయనకు గజమాల వేసి, దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే కొండబాబు,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,సిటీ ప్రెసిడెంట్ వీరు మల్లిపూడి, కాకినాడ రూరల్ తెలుగుదేశం నాయకులు పంతం చప్పిడి వెంకటేశ్వరరావు,నులుకుర్తి వెంకటేశ్వరరావు,వి.వై. దాసు,కటకంశెట్టి బాబీ,కరెడ్ల గోవిందు,బీజేపీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఒకటిన్నర క్వింటాల గోటి తలంబ్రాలు - ఆధ్యాత్మిక సేవా సమితి



**టీ నర్సాపురం, పెన్ పవర్, మార్చి 28:**

ఒకటిన్నర క్వింటాళ్ల గోటి తలంబ్రాలను ఈ సంవత్సరం భద్రాచలంసీతారాముల ఆలయానికి అందజేస్తున్నట్లు జంగారెడ్డి గూడెంకు చెందిన శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సంస్థ సమితి ఉపాధ్యక్షులు వెదుళ్ళ రామకృష్ణ మరియు టీ నర్సాపురం యాదవ సంఘం అధ్యక్షులు కొరివి శేషారావు లు తెలిపారు.టీ నర్సాపురంలో శుక్రవారం గోటి తలంబ్రాలు భక్తులు వద్ద నుంచి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో మూడు క్వింటాళ్ల ధాన్యాన్ని దాదాపుగా ఏలూరు జిల్లా పశ్చిమగోదావరి జిల్లాలో ఇచ్చినట్లు తెలిపారు. ధాన్యాన్ని గోటి తో ఒలవగా ఒక క్వింటన్నర తలంబ్రాలు వస్తాయన్నారు. ప్రస్తుతము తలంబ్రాలను భక్తులు వద్ద నుంచి సేకరించినట్లు తెలిపారు. ఈ యొక్క తలంబ్రాలను ఏప్రిల్ రెండవ తారీఖున జంగారెడ్డిగూడెం నుండి సుమారు 6000 మంది భక్తులతో పాదయాత్రగా తీసుకుని బయలుదేరుతామన్నారు .శ్రీరామ నవమి కి ఒకరోజు ముందు ఆలయంలో ఈ తలంబ్రాల అప్పగిస్తామనితెలిపారు. శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా పాదయాత్రతో వెళ్లి తలంబ్రాలు ఇచ్చే ఆనవాయితీ ఉందన్నారు.

## మంత్రి నారాయణకు ఘన స్వాగతం



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 28 :**కాకినాడ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిమిత్తం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కి విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి,రాష్ట్ర మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్,కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు లు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 90 శాతం వడ్డీ మాఫీ... ఆస్తి పన్ను బంపర్ ఆఫర్..

**హైదరాబాద్, మార్చి 28, పెన్ పవర్:** తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆస్తిపన్ను బకాయిల వడ్డీని 90శాతం మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీఎస్)ను అమల్లోకి తెచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలన్నీటిని ఒకేసారి చెల్లించిన వారికి 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలను వడ్డీతో సహా చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఏడాది ఆస్తిపన్నుల్లో 90 శాతం వడ్డీ మాఫీని వర్తింపజేస్తూ మిగిలిన పన్నులను వసూలు చేయాలని సూచించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో మున్సిపల్ అధికారులు ఆస్తిపన్ను వసూలుకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. పన్ను బకాయి దారులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేసి, ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు. రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించని బకాయిదారుల ఆస్తులు సీజ్ చేసి మున్సిపల్ పరంగా సేవలను నిలిపివేస్తున్నారు. నల్లా కనెక్షన్లు తొలగిస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్లో ఓ థియేటర్, పార్క్, పలు షాపులు, ఇళ్లను సీజ్ చేశారు. సెలవు రోజుల్లో సైతం పన్నువసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బకాయి వసూళ్ళకు హైదరాబాద్ తరహాలో వడ్డీ మాఫీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు వర్తింపజేసింది. ఈ పథకాన్ని మార్చి మొదటి వారంలో ప్రకటిస్తే ఇప్పటి వరకు చాలా మేరకు వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించేవారు. నెలాఖరులోగా ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఐదు రోజుల గడువుతోనే ఈ వడ్డీ మాఫీ పథకాన్ని అమల్లోకి తేవడంతో ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు నగర పాలక సంస్థలతోపాటు 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. జమ్మికుంట, హుజూరాబాద్ రెండు మున్సిపాలిటీల్లో మినహా ఎక్కడా ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు చాలా ఏళ్ళ నుంచి బకాయిపడ్డ వారు ఉన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 52 కోట్ల రూపాయల ఆస్తిపన్నులు వసూలు కావాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు కేవలం 65 శాతం సుమారు 34 కోట్ల రూపాయల మేర ఆస్తి పన్నులు వసూలయ్యాయి. మిగిలిన 18 కోట్లలో బకాయిలే ఎక్కువగా ఉండడంతో 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తేవడంతో బల్దియా ఆదాయం ఐదు కోట్ల నుంచి ఎనిమిది కోట్ల మేరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు వడ్డీతో కలిపి ఆస్తిపన్నులు చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వడ్డీలోని 30 శాతం ఆస్తిపన్ను చెల్లించినట్లుగా జమ చేయాల్సి ఉండడంతో మరో కోటి రూపాయల మేరకు ఆదాయం తగ్గవచ్చని భావిస్తున్నారు. బకాయిలపై వడ్డీ మాఫీ పథకంతో ఎక్కువగా లబ్ది పొందేది. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలేనని, మిగిలిన మున్సిపాలిటీల్లో అంతగా ప్రభావం ఉండదని చెబుతున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా 38,654 మంది తమ ఆస్తిపన్నులను చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చినందున వెంటనే ఆస్తిపన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించి వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు చెల్లించే పన్నులతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉందని తెలిపారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ అధికారులు కోరుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల్లో మినహా ఏ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో ఆస్తిపనుసులు కాలేదు, కొన్నిచోట్ల 70% మరికొన్నిచోట్ల 90% వరకు పన్ను వసూలు అయింది. 100% ఆస్తిపన్ను వసూలు కావాలంటే ప్రస్తుతం ఇచ్చిన ఆస్తిపన్నులో 90శాతం వడ్డీ మాఫీ వన్ టైం సెటిల్మెంట్ ను నగర ప్రజలు స్వాగతిస్తు మరో 15 రోజుల వరకు పొడిగిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మార్చి 31 లోగా చెల్లిస్తేనే వడ్డీ మాఫీ వర్తిస్తుందంటూ గడువు విధించారని, ఈ ఐదు రోజుల్లో 30వ తేదీన ఉగాది, 31న రంజాన్ పండుగలు ఉన్నందున వడ్డీ మాఫీ పథకాన్ని పొడగించాలని ప్రజలు కోరుతున్నారు. వడ్డీ మాఫీ గడువును పొడగిస్తేనే వంద శాతం ఆస్తిపన్ను వసూలవుతాయని, ఐదురోజుల్లో టార్గెట్ చేరుకోవడం కష్టమేనని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

# భూముల వేలం...రచ్చేంటీ...



**హైదరాబాద్, మార్చి 28, పెన్ పవర్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యూనివర్శిటీకి చెందిన భూములను వేలం వేయటమేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ భూమి యూనివర్శిటీకి చెందినదని? ఇక్కడ జీవ వైవిధ్యాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలున్నాయని ఆరోపిస్తున్నారు. ఓవైపు విద్యార్థుల ఆందోళన చేస్తుండగా? మరోవైపు ప్రభుత్వ స్పందన మరోలా ఉంది. ఆ భూములతో యూనివర్శిటీకి సంబంధం లేదని స్పష్టం చేస్తోంది. ఆ 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదే అని చెబుతోంది. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించామని అంటోంది. అసలు హెచ్ సీయూ భూముల వివాదమేంటి..? విద్యార్థుల ఆందోళనకు కారణాలేంటి..? వంటి వాటిపై అంశాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఇక్కడ తెలుసుకోండి?

**ఊఅజ భూముల వివాదం – ముఖ్యమైన విషయాలు:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో(కంచ గచ్చిబౌలి) 400 ఎకరాల భూమిని టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలను వేలం వేసేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే బిడ్డింగ్స్ కూడా దాఖలయ్యాయి.

400 ఎకరాల భూముల వేలాన్ని యూనివర్శిటీ విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని? ఆ 400 ఎకరాలు యూనివర్శిటీకి చెందినవి చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో యూనివర్శిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి మొదట విశ్వవిద్యాలయానికి చెందినదని అని చెబుతున్నారు. వేలం నిలిపివేయాలని విద్యార్థులతో పాటు విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి కూడా లేఖ రాశారు. విశ్వవిద్యాలయం యొక్క విలువైన వనరులను దోచుకునేలా భూములను వేలం వేస్తున్నారు హెచ్ సీయూ విద్యార్థి జేఏసీ ఆరోపిస్తోంది. వీరికి పలువురు ప్రకృతి ప్రేమికులు కూడా మద్దతునిస్తున్నారు. అటవీ ప్రాంతాన్నిఅభివృద్ధి చేస్తే నగరానికి సమీపంలో కొలువైన జీవవైవిధ్యం అంతరించిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. హెచ్సీయూ భూముల చరిత్ర చూస్తే? ఈ యూనివర్శిటీని 1974లో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో 2,300 ఎకరాల భూమిని కేటాయించారు. పలు విభాగాలకు కేటాయింపులు చేయగా.. ప్రస్తుతం 1800 ఎకరాల వరకు భూమి ఉందని లెక్కలు చెబుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం, యూనివర్శిటీ మధ్య ఉన్న భూవివాదానికి కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమి కేంద్రంగా ఉంది.

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం(2003)లో 400 ఎకరాల భూమిని క్రీడా సౌకర్యాల అభివృద్ధి పేరిట ఐఎంజీ అకాడమిస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. ఐఎంజీ ఆ ప్రాజెక్టును ప్రారంభించలేదు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలటంతో?. 2006లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేటాయింపును రద్దు చేసింది.

ఇదే విషయంపై ఐఎంజీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరగా? ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కూడా ఐఎంజీ ఆశ్రయించింది. అక్కడ కూడా వారి పిటిషన్‌ను కొట్టివేసింది. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌లు రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఈ 400 ఎకరాలను ప్రభుత్వ భూమిగా ధ్రువీకరించారు. ఈ భూమికి అటవీ శాఖకు ఏ సంబంధం లేదని ప్రభుత్వం ప్రకటన కూడా విడుదల చేసింది. ఈ భూమిని ఇటీవలే టీజీఐఐసీకి కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ఈ భూమిని వేలానికి కూడా ఇటీవలే ప్రకటన జారీ కాగా.. బిడ్డింగ్స్ దాఖలయ్యాయి.

భూముల వేలాన్ని ఖండిస్తున్న విద్యార్థులు? ఆందోళన చేస్తున్నారు. అయితే ఈ ఆందోళనల నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పందించారు. "25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు(ఐఎంజీ)గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం" అని చెప్పారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఇదే విషయంపై స్పందించారు. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల భూమిలో బఫెలో లేక్, పికాక్ లేక్ వంటి ప్రకృతి ప్రదేశాలు లేవు. యూనివర్శిటీ భూములను తీసుకోవటం లేదని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని రెండు సరస్సులతో పాటు అక్కడి ప్రకృతిని కూడా రక్షిస్తామని చెప్పారు.

విద్యార్థుల ఆందోళనకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతు తెలిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన పలువురు విద్యార్థి సంఘాల నాయకులు.. మంగళవారం కేటీఆర్ ను కలిశారు. తమ ఉద్యమానికి మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న నేపథ్యంలో?. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా మద్దతు అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృక్షజాలం నశించి?. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్య ప్రభుత్వం ఇది..

రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తోందని.. ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొండంత అండగా నిలబడుతుందని ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చుతూ ముందుకు సాగుతున్నామని ఇందులో ఇలాంటి సందేహం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజలకు స్వయంగా అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాలైన ఫరూక్ నగర్, కొత్తూరు కొందుర్గు చౌదరిగుడా కేశంపేట నందిగామ మండలాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 24లక్షల 5 వేల రూపాయలను చెక్కులను స్వయంగా అందజేశారు. అదేవిధంగా కొత్తూరు మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులు, కొందుర్గు మండలానికి చెందిన 53, చౌదరిగుడా మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులు, కేశంపేట మండలానికి చెందిన 79 మంది, నందిగామ మండలానికి చెందిన 16 మందికి మొత్తం 218 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల కింద ప్రభుత్వం రూ. 2 కోట్ల 18 లక్షల 10 వేల 116 రూపాయల చెక్కులను అందజేసినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈ ఒక్కరోజు అందజేసినట్టు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు పనిచేస్తారని ఇందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్ సమావేశ మందిరం వందలాది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం అందజేయడంతో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంతో పాటు మండల పరిషత్ సమావేశ మందిరం జనాలతో కిక్కిరిసిపోయింది. లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున తరలిరావడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఉగాది రంజాన్ పండుగలకు ముందు ప్రభుత్వం ద్వారా చెక్కులు అందజేయడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

# నంద్యాలలో కొట్టుకున్న హిజ్రాలు

**బిక్షాటన విషయంలో హిజ్రాల వర్గాల మధ్య ఘర్షణ**

**నంద్యాల: పెన్ పవర్:**నంద్యాలలో బిక్షాటన విషయంలో రూరల్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ల ముందే హిజ్రాలు కారంపొడి చల్లుకొని, రాళ్లతో దాడులకు పాల్పడి వీరంగం సృష్టించారు. బిక్షాటన విషయంలో పాణ్యం, నంద్యాలకు చెందిన హిజ్రాల వర్గాల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. నంద్యాలలో బిక్షాటన చేయడానికి పాణ్యం వర్గం ప్రయత్నిస్తుండగా, నంద్యాల వర్గం అడ్డుకుంటోంది. ఈ క్రమంలో రూరల్ పిఎస్ ముందు ఎదురుపడ్డ రెండు వర్గాలు, దీంతో ఇరువర్గీయులు ఒకరిపై ఒకరు కారంపొడి చల్లుకొని రాళ్లు రువ్వుకుని బీభత్సం సృష్టించారు. దీంతో టూ టౌన్ రూరల్ పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి వంద హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు.

# ఇంద్రకీలాద్రిలో భక్తుల కోసం వేసవి ఏర్పాట్లు

**విజయవాడ:పెన్ పవర్:** ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం వేసవి సందర్భంగా పలు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ తెలిపారు. రాజగోపురం ప్రాంగణం, ప్రాకార మండపం ప్రాంతం వంటి ప్రధాన ప్రాంతాలు, భక్తులు వేచి ఉండే ప్రదేశాల్లో చలువ పందిర్లు, ఎండ వేడిమికి భక్తుల కాళ్ళు కాలకుండా వైట్ కూలింగ్ పెయింట్ వేయించడం, ఇప్పటికే మంచి నీటి సరఫరా చలి వేంద్రాలు ప్రారంభం చేయగా,ఉగాది నుండి ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

**టిడిపి కోశాధికారి వి.నాగేశ్వరరావు**

**అరకులోయ: పెన్ పవర్:**అరకు నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులకు నియోజక వర్గ పార్లమెంట్ రాష్ట్ర స్థాయి నాయకులకు విన్నపం నేడు తే 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఖచ్చితంగా పార్టీ జెండాను ఎగురవేయాలి. ఆరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు తెలిపారు అనంతరం నా తెలుగు కుటుంబం ప్రతిజ్ఞ చేయాలి. పార్టీ అధిష్టానం వీడియోని పంపడం జరుగుతుంది.

మండల పార్టీ అధ్యక్షులు మండల కేంద్రాల్లో ఖచ్చితంగా పార్టీ జెండాను ఎగురవేయాలి.

గ్రామ పంచాయితీ నాయకులు ప్రతి గ్రామంలో/వార్డులో పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రతి ఒక్కరూ నా తెలుగు కుటుంబం ప్రతిజ్ఞ చేయాలి.

# యువకుని ప్రాణం తీసిన ప్రేమ వ్యవహారం



**పెద్దపల్లి: పెన్ పవర్:**ప్రేమికులుగా పెళ్లిపీటలు ఎక్కాలని కలలు కన్న ఓ యువకుడి ప్రాణం క్షణికావేశానికి బలైంది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఓ పరువు హత్య చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ అదే గ్రామానికి చెందిన ఓ యువతితో ప్రేమలో ఉన్నాడు. కానీ, వీరి కులాలు వేరు కావడంతో యువతి తండ్రి ఈ ప్రేమను తీవ్రంగా వ్యతిరేకించాడు. తన హెచ్చరికలను పట్టించుకోకుం డా ప్రేమను కొనసాగించడంతో కోపోద్రిక్తుడైన తండ్రి ఘాతు కానికి ఒడిగట్టాడు. గురువారం రాత్రి పది గంటల ప్రాంతంలో గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సాయికు మార్ తన స్నేహితు లతో మాట్లాడుతుం డగా యువతి తండ్రి అక్కడికి చేరుకున్నాడు. ఒక్కసారిగా గొడ్డలితో అతనిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్‌ను సుల్తానాబా ద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చి చికిత్స అందిస్తుం డగా ప్రాణాలు కోల్పోయాడు. హత్య జరిగిన రోజు సాయి కుమార్ పుట్టినరోజే కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఘటనపై పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆసుపత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్యతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పదవ తరగతి పరీక్షా అధికారిని కాటేసిన పాము

**పల్నాడు: పెన్ పవర్:** చిలకలూరిపేటలో పదో తరగతి పరీక్షల అధికారి పాముకాటుకు గురైయారు. వేద స్కూల్లో పరీక్షల చీఫ్ సూపరిటెండెంట్ విధులు నిర్వహిస్తున్న కరీముల్లాను పాము పరీక్షా హాలులోనే కాటేసింది. అయనను చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఆర్థిక ఇబ్బందులతో పసికందును చంపేసిన కన్న తల్లి

**రంగారెడ్డి: పెన్ పవర్:**ఆర్థిక ఇబ్బందులతో ఒక తల్లి తన 14 రోజుల పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపేసింది. మైలార్దేవ్ పల్లి ఆలీ నగర్లో హృదయ విదారక ఘటన జరగింది. పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపి ప్రమాదవశాత్తుగా క్రియేట్ చేసిన తల్లి విజ్జి. స్నానం చేసి వచ్చేసరికి బకెట్లో పసికందు పడిపోయిందని నాటకమాడింది. పోలీసులు తల్లే పసికందుని చంపినట్లుగా నిర్ధారించారు. ఆర్థిక సమస్యలతోనే పసికందుని చంపినట్లుగా గుర్తించారు. భర్త మణికి రెండు కిడ్నీలు చెడిపోవడం.. కుటుంబ పోషణ భారంగా మారడంతో పసికందును హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. తమిళనాడుకు చెందిన దంపతులు మణి, విజ్జు .. పొట్ట చేతపట్టుకొని హైదరాబాద్ వచ్చారు.

# గోపాల్ నగర్ లో పోలీస్ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై అవగాహన

**నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు**

**తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్**

**తాండూర్: పెన్ పవర్:**తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోపాల్ నగర్ గ్రామంలో శుక్రవారం రోజున నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్కడి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గుతుందన్నారు. అదేవిధంగా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగుతుందన్నారు.

# చెన్నై ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్.. రూ.13 కోట్ల ప్లేయర్ మ్యాచ్ నుంచి ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో అత్యంత ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న రెండ్లు జట్లు శుక్రవారం (మార్చి 28) తలపడుతున్నాయి. ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న CSK , RCB% మ్యాచ్ కోసం చెపాక్ స్టేడియం సిద్ధమైంది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ కోసం రెండు జట్లు వ్యూహాలను, అస్త్రశస్త్రాలను సిద్ధం చేశాయి. మోస్ట్ ఫేవరెట్ జట్లలో ఎవరు గెలుస్తారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. చెన్నై సపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్ కు ముందు చెన్నై ఫ్యాన్స్ కు షాకింగ్ న్యూస్. చెన్నై ఫ్రాంఛైజ్ 13 కోట్ల రూపాయలు పెట్టి కొన్న ప్లేయర్ ఈ మ్యాచ్ కు అందుబాటులో లేకపోవడం ఫ్యాన్స్ ను కలవర పెడుతోంది. RCB తో జరిగే ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ లో చెన్నై ఫాస్ట్ బౌలర్ మతీశా పతిరణ అందుబాటులో ఉండటం లేదు. ప్రి మ్యాచ్ ప్రెస్ మీట్ లో భాగంగా.. CSK హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ఈ విషయాన్ని ప్రకటించారు. పతిరణ ఇంకా గాయాల

నుంచి కోలుకోలేదని, ప్రస్తుత మ్యాచ్ లో ఆడటం లేదని తెలిపారు. ముంబైతో జరిగిన మ్యాచ్ లో కూడా పతిరన మ్యాచ్ కు దూరంగానే ఉన్నాడు. గత ఐపీఎల్ (IPL 2024) లో అద్భుతమైన బౌలింగ్ తో అందరినీ ఆకట్టుకున్న పతిరణను CSK 13 కోట్ల రూపాయలకు రిటైన్ చేసుకుంది. అయితే గాయాల కారణంగా ఈ మ్యాచ్ స్క్వాడ్ లో పతిరణ లేకపోవడం ఫ్యాన్స్ కు నిరాశ కలిగించే అంశం గా చెప్పవచ్చు.

ఈ మ్యాచ్ గురించి కోచ్ ఫ్లెమింగ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. CSK గానీ.. RCB గానీ.. గత ఐపీఎల్ పర్ఫార్మెన్స్ ఆధారంగా అంచనా వేయలేం. RCB కి విరాట్ కోహ్లీ బిగ్ స్ట్రెంత్.. అతనితో పాటు ఈ సారి టీమ్ బలంగా ఉంది. చెన్నై కూడా చిన్న చిన్న మార్పులతో బలంగా ఉంది. ఎవరి బలాబలాలు ఏంటన్నది గ్రౌండ్ లోనే చూడాలి" అని అన్నారు.

# ఉప్పల్‌లో తమన్ షో అదుర్స్.. హోరెత్తిన స్టేడియం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌కు ఆతిథ్యం ఇస్తున్న వేదికల్లో ఆరంభ వేడుకల్లో భాగంగా గురువారం సన్ రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జైయింట్స్ మ్యాచ్‌కు ముందు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పెర్ఫామెన్స్ చేశాడు. తాను మ్యూజిక్ ఇచ్చిన పలు సినిమా పాటలతో అభిమానులను అలరించాడు. దాదాపు 20 నిమిషాల పాటు జరిగిన ఈ ఈవెంట్‌లో మొదట గ్రౌండ్‌లో వేసిన స్టేజ్‌పై పెర్ఫామెన్స్ చేసిన తమన్ తర్వాత స్పెషల్ కార్ట్ కారులో గ్రౌండ్ చుట్టూ తిరుగుతూ ఫ్యాన్స్‌లో జోష్ నింపాడు.

అప్పటికే స్టేడియం నిండిపోగా.. తమన్ పాటలకు అభిమానులూ కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఎల్‌ఈడీ లైటింగ్ షో కూడా ఆకట్టుకుంది. ఇన్నింగ్స్ మధ్యలో ఫ్లడ్ లైట్స్ ఆర్పేసి చీకట్లో లేజర్ లైటింగ్ షో, ఫైర్ వర్క్స్?ను




అభిమానులు ఎంజాయ్ చేశారు. ఈ మ్యాచ్‌కు 35,766 మంది ప్రేక్షకులు హాజరయ్యారు.

# ఫస్ట్ ధోనీకి.. తర్వాతే సీఎస్కేకు సపోర్ట్.. ఇది వారికి ఇబ్బందికరమే: రాయుడు



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ క్రేజ్‌కు కారణం ఎంఎస్ ధోనీ. సుదీర్ఘంగా ఆ జట్టుతో ప్రయాణిస్తోన్న అతడి కోసమే మైదానాలకు వచ్చేవాళ్లు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికీ ధోనీ బ్యాటింగ్ చూసేందుకు ప్రేక్షకులు పోటీపడతారు. అయితే, ధోనీ క్రేజ్ ముందు సీఎస్కేలోకి కొత్తగా వచ్చే క్రికెటర్లు ఇబ్బందిపడతారని.. వారిపై ఒత్తిడి కూడా ఎక్కువగా ఉంటుందని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వ్యాఖ్యానించాడు. అసలు సీఎస్కేకు మద్దతు ఇస్తున్నారంటే తొలుత ధోనీ కి ఫ్యాన్స్ అయి ఉంటారని వెల్లడించాడు. "సీఎస్కేలో కొత్తవాళ్లకు ఆరంభంలో కాస్త కష్టంగా అనిపిస్తుంది. ధోనీ కోసం అభిమానులు భారీగా వస్తారు. ఆ మద్దతు అద్భుతం. బ్యాటింగ్‌కు వెళ్లినప్పుడు త్వరగా ఔటై పోవాలని వారు కోరుకుంటారు. అలాగని జట్టు ఓడిపోవాలని కాదు. ధోనీ త్వరగా బ్యాటింగ్‌కు రావాలనేదే వారి ఆకాంక్ష. అందుకే, అతడిని తలా (నాయకుడు) అని పిలుస్తారు. సీఎస్కేపై ధోనీ ప్రభావం చాలా ఎక్కువ. ఆ జట్టు కోసం అతడు చేసిన దానికే పెద్దఎత్తున ఫ్యాన్స్ అయిపోయారు" అని రాయుడు తెలిపాడు.

చాలామంది బయటకు చెప్పలేరు.. "ఐపీఎల్ ఆరంభం నుంచి ధోనీ క్రేజ్‌తోనే సీఎస్కే ముందుకుసాగుతోంది. చాలామంది క్రికెటర్లు తమ మనసులో అనుకొన్న విషయాలను బయటకు చెప్పలేరు. అలాంటివాటిల్లో ధోనీ క్రేజ్ కూడా ఉంటుంది. ధోనీని క్రీజ్‌లో చూడాలనుకొనే క్రమంలో సొంత జట్టు బ్యాటర్లనే ఔట్ కావాలని కోరుకుంటారు. ఇది కాస్త కొత్తగానే అనిపిస్తుంది. జట్టులోని ఇతర ప్లేయర్లు తమ సత్తా చాటేందుకు వేదికగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. అదే సమయంలో ఒత్తిడి కూడా ఎక్కువగానే ఉంటుంది. దీనిని తప్పించుకోవడం చాలా కష్టం. ధోనీ రిటైర్‌మెంట్ అంశం ఎప్పుడూ క్లిష్టమైందే. అభిమానులను ఈ స్థాయిలో మైదానాలకు రప్పించే స్థాయి కలిగిన క్రికెటర్‌ను మరొకరిని తయారుచేసుకోవాల్సిన అవసరం సీఎస్కేకు ఉంది. ధోనీ ఉండటం వల్ల ప్రతి రోజూ స్టాండ్స్ నిండిపోతున్నాయి. ఈ స్థాయి క్రికెటర్ మరొకరు లేరని భావిస్తున్నా" అని రాయుడు తెలిపాడు.

# బుట్ట బొమ్మ మరీ అంత చీప్ అయ్యిందా..?





బుట్ట బొమ్మ పూజా హెగ్దే రెండేళ్ల క్రితం వరకు టాలీవుడ్ లో టాప్ ప్లేస్ లో ఉండగా వరుస సినిమాలు నిరాశపరచడంతో అమ్మడికి అవకాశాలు రాలేదు. హారిక హాసిని వారి గుంటూరు కారం సినిమా వచ్చినట్టే వచ్చి మిస్ అయ్యింది. అప్పటి నుంచి టాలీవుడ్ లో పూజా హెగ్దే సినిమా అంటూ రాలేదు. బాలీవుడ్ లో కూడా అమ్మడికి పెద్ద ఆశించిన జోష్ కనిపించట్లేదు. ఐతే ఉన్నంతలో పూజా హెగ్దేకి కోలీవుడ్ లో ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు తమిళ్ లో రెండు క్రేజీ ప్రాజెక్టులు చేస్తుంది. అందులో ఒకటి సూర్య రెట్రో సినిమా కాగా మరొకటి దళపతి విజయ్ జన నాయగన్. రెట్రో సినిమా కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్ లో వస్తుంది. ఈ సినిమా మే 1న రిలీజ్ లాక్ చేశారు. రెట్రో నుంచి ఈమధ్యనే వచ్చిన సాంగ్ తో పూజా హెగ్దే సందడి మొదలైంది. ఐతే కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లో కోలీవుడ్ నుంచి వచ్చిన ఛాన్స్ కాబట్టి పూజా బేబీ రెమ్యునరేషన్ విషయంలో పట్టింపులు లేనట్టుగా ఉందని తెలుస్తుంది. సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో టాప్ ప్లేస్ లో ఉన్న టైం లో మంచి రెమ్యునరేషన్ అందుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం ఆఫర్లు వస్తే చాలు పారితోషికం సంగతి తర్వాత అన్నట్టుగా ఉంటుందట. రెట్రో సినిమాకు మామూలుగా ఆమె తీసుకునే రెమ్యూనరేషన్ కన్నా చాలా తక్కువ తీసుకుందని చెబుతున్నారు. ఐతే రెట్రో సినిమాతో పూజా సౌత్ లో సూపర్ కంబ్యాక్ అవ్వాలని చూస్తుంది. రెట్రోలో పూజా పాత్రకు కూడా మంచి వెయిట్ ఉంటుందని టాక్. అంతకుముందు పూజా అంటే కేవలం గ్లామర్ షో కోసమే అన్న టాక్ ఉండేది కానీ రెట్రో సినిమాలో మాత్రం అమ్మడి క్యారెక్టర్ నెక్ట్స్ లెవెల్ అని టాక్. ఇక ఈ సినిమా తర్వాత విజయ్ జన నాయగన్ లో కూడా పూజా సర్ ప్రైజ్ చేస్తుంది. ఐతే ఆ సినిమా రిలీజ్ కు చాలా టైం ఉంది కాబట్టి ఈలోగానే మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. కోలీవుడ్ సరే కానీ పూజా బేబీకి తెలుగులో మరో ఛాన్స్ ఎప్పుడంటూ ఆమె ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఒకటి రెండు సినిమాల్లో పూజా హెగ్దే ని తీసుకుంటున్నారన్న డిస్కషనే తప్ప ఏది ఫైనల్ అవ్వట్లేదు.



**రిత్తికా చక్రవర్తి తెల్ల గులాబీ మరియు అనంతలో అప్రయత్నంగా ఆకర్షణతో మెరిసింది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com